వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 24, ఫిబ్రవరి 2026 16 పేజీలు



ప్రయివేట్, ప్రభుత్వం స్థలాలేవైన సంబంధం లేదు..
అధికారుల అండదండలతో అక్రమంగా తవ్వకాలు..
ప్రశ్నించిన భాధితులను అధికారుల పేరుతో బెదిరింపులు..
చోద్యం చూస్తున్న మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులు



# బంటం చెరువులో మట్టి దందా



2లో

వరంగల్ క్రైం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలాలైనా ప్రైవేట్ స్థలాలైనా ఎండోమెంట్ భూములైనా చెరువు శిఖాలైనా కాదేది ఆక్రమణకు అతీతం అన్నట్టుగా మట్టి మాఫియా దళారులు వ్యవహరిస్తున్నారు. సామాజిక బాధ్యత లేదు చెరువులపై భక్తీ లేదు అధికారులంటే భయం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ శాఖకు తెలియనిదా గ్రామ పాలకులకు కనబడనిదా అయినా మట్టిని దర్జాగా కాజేసి సొమ్ములు చేసుకుంటున్నారు. నడికూడ మండల కేంద్రంలో మొరం రాత్రి పగలు తేడా లేకుండా తవ్వకాలు జరిపి కోట్లు గాడిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు పాతరేసింది. సర్వేనెంబర్ 271, 272, 273,274, లో తరతరాలుగా అనుభవిస్తున్న రైతుల భూముల్లో అడ్డగోలుగా మొరం తవ్వకాలు చేస్తున్నారని వాపోతున్నారు.

## పత్తి రైతులకు ఉపశమనం

ఈనెల 27 వరకు పత్తి కొనుగోళ్లు
గడువు దగ్గర పడుతుండడంతో
పత్తి ఏరే పనుల్లో రైతన్న



2లో

బయ్యారం,ప్రభాత వార్త, :ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. అధిక వర్షాలతో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిభందకం ఏర్పడడంతో పత్తి రైతులు నష్టపోతూ వస్తున్నారు. పెట్టుబడి పెద్ద మొత్తంలో పెడుతూ ఆశించిన దిగుబడి రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయంలో అవాంతరాలు ఏర్పడుతుండడంతో దిగుబడి తగ్గి పెట్టుబడి పూడక పత్తి రైతులు దిగాలు చెందుతున్నారు. పత్తి కొనుగోలు విషయం లో యాప్ విధానాన్ని అమలు చేయడము రైతులను ఇబ్బందులకు గురి చేసింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు యాప్ పై అవగాహన లేక అవస్థలు పడ్డారు.

## కాళేశ్వరంలో గాలివాన హల్‌చల్...

కుప్పకూలిన స్తంభాలు, చెట్లు..!
ప్రకృతి ప్రకోపం...కాళేశ్వరాన్ని వణికించిన గాలిదుమారం..
రేకులు ఎగిరి, చెట్లు విరిగి తీవ్ర నష్టం...
గాలివాన ధాటికి కకావికలమైన కాళేశ్వరం..
భయాందోళనలో భక్తులు, ప్రజలు..



2లో

మహాదేవపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో సోమవారం ప్రకృతి ప్రకోపించింది. అకస్మాత్తుగా మారిన వాతావరణంతో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ గాలివాన ధాటికి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది.



2లో

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో 10 వ తరగతి పరీక్షలు నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతోసమన్వయ సమావేశం నిర్వహించారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో 10 వ తరగతి పరీక్షలు నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతోసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 2026లో పరీక్షలు నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు 14 032026 నుండి 16042026 వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు తరలించాలని సూచించారు. జిల్లాలో 21 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణకు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు



మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర సేవలకు వైద్య కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, అలాగే 108 వాహనాలు, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, డీఈఓ రాజేందర్, వైద్యాధికారి మధుసూదన్, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో గాలివాన హల్‌చల్...

కుప్పకూలిన స్తంభాలు, చెట్లు..!

ప్రకృతి ప్రకోపం...కాళేశ్వరాన్ని వణికించిన గాలిదుమారం..

రేకులు ఎగిరి, చెట్లు విరిగి తీవ్ర నష్టం...

గాలివాన ధాటికి కకావికలమైన కాళేశ్వరం..

భయాందోళనలో భక్తులు, ప్రజలు..

**మహాదేవపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో సోమవారం ప్రకృతి ప్రకోపించింది. అకస్మాత్తుగా మారిన వాతావరణంతో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ గాలివాన ధాటికి జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది.

### స్తంభాలు నేలమట్టం..నిలిచిన విద్యుత్...

గాలి తీవ్రతకు కాళేశ్వరంతో పాటు శివారు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. భారీ వృక్షాలు విద్యుత్ తీగలపై పడటంతో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు రంగంలోకి దిగి పునరుద్ధరణ పనులు చేపడుతు న్నారు. ఎగిరిపోయిన పైకప్పులు.. కూలిన షెడ్లు... ఈదురుగాలుల వేగానికి అనేక వ్యాపార సముదాయాల, చిన్నపాటి షాపుల రేకుల పైకప్పులు గాలికి కొట్టుకుపోయాయి. కొన్ని చోట్ల తాత్కాలిక షెడ్లు కుప్పకూలాయి. ఆలయ పరిసరాల్లోని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్లు, ఫ్లెక్సీలు చిందరవందరగా పడిపోయాయి. రోడ్లపై భారీగా చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

### భయాందోళనలో ప్రజలు, భక్తులు...

ఒక్కసారిగా వచ్చిన గాలిదుమా రంతో స్థానిక ప్రజలు, క్షేత్రానికి వచ్చిన భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. చెట్లు, స్తంభాలు ఎప్పుడు మీద పడతాయోనన్న భయంతో సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. అదృష్టవశాత్తూ ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. కానీ ఆస్తి నష్టం భారీగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు వర్షం



సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద ఉండరాదని అధికారులు సూచిస్తున్నారు.



# పత్తి రైతులకు ఉపశమనం

ఈనెల 27 వరకు పత్తి కొనుగోళ్లు

గడువు దగ్గర పడుతుండడంతో పత్తి ఏరే పనుల్లో రైతన్న

**బయ్యారం,ప్రభాత వార్త, :**ఈ సంవత్సరం పత్తి సాగు చేసిన రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. అధిక వర్షాలతో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. ప్రతి ఏటా ఏదో ఒక ప్రతిభందకం ఏర్పడడంతో పత్తి రైతులు నష్టపోతూ వస్తున్నారు. పెట్టుబడి పెద్ద మొత్తంలో పెడుతూ ఆశించిన దిగుబడి రాకపోవడంతో దిగాలు చెందుతున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయంలో అవాంతరాలు ఏర్పడుతుండడంతో దిగుబడి తగ్గి పెట్టుబడి పూడక పత్తి రైతులు దిగాలు చెందుతున్నారు. పత్తి కొనుగోలు విషయం లో యాప్ విధానాన్ని అమలు చేయడము రైతులను ఇబ్బందులకు గురి చేసింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు యాప్ పై అవగాహన లేక అవస్థలు పడ్డారు. పత్తి పంట కొనుగోళ్ల విషయంలో రైతుల విజ్ఞప్తి మేరకు గడువు పెంచుతూ వస్తున్నారు. ఈనెల 20 వరకు మాత్రమే పత్తి కొనుగోలు చేస్తామని సిసిఐ ప్రకటించింది. కానీ రైతులు గడువు పెంచాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విన్నవించగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడి పత్తి కొనుగోలు ఈనెల 27 వరకు చేసేలా అనుమతి



తీసుకున్నారు. దీంతో పత్తి రైతులు గడువు సమీపిస్తున్నందున పత్తి ఏరే పనుల్లో నిమగ్నం అయ్యారు. కూలీలు దొరకకపోతే ఇతర ప్రాంతాల నుంచి రప్పించి పత్తి ఏరించి కొనుగోలు కేంద్రాలకు రప్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేశారు. ఇళ్లలో ఉంచిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పత్తి చేలో కూలీలతో ఏరివేసే ప్రక్రియ వేగవంతం చేసి కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నలభై శాతం పత్తి కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉందని అధికారులు అంటున్నారు. మరో నాలుగు రోజులు గడువు ఉండడంతో రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తరలించే పనులు వేగవంతం చేశారు. గడువు సమీపిస్తుండడంతో సిసిఐ పత్తి కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేసింది. కాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు తీసుకురావడంతోపాటు రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం కొనసాగుతుంది. రైతుల వివరాలను రిజిస్ట్రీ చేయించుకోవాలి. అదేవిధంగా పంటల నమోదు నిమిత్తము యాప్ లో వివిధ పంటల సాగు వివరాలను నమోదు చేస్తున్నారు. రైతులు ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు యాప్ లో నమోదు చేయడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు పొందే అవకాశం ఉంటుంది.



# బంటం చెరువులో మట్టిమాఫియా

ప్రయివేట్, ప్రభుత్వం స్థలాలేవైన సంబంధం లేదు..

అధికారుల అండదండలతో అక్రమంగా తవ్వకాలు..

ప్రశ్నించిన భాధితులను అధికారుల పేరుతో బెదిరింపులు..

చోద్యం చూస్తున్న మైనింగ్, రెవిన్యూ, పోలీస్ అధికారులు

**వరంగల్ క్రైం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ప్రభుత్వ స్థలాలైనా ప్రైవేట్ స్థలాలైనా ఎండోమెంట్ భూములైనా చెరువు శిఖాలైనా కాదేది ఆక్రమణకు అతీతం అన్నట్టుగా మట్టి మాఫియా దళారులు వ్యవహరిస్తున్నారు. సామాజిక బాధ్యత లేదు చెరువులపై భక్తీ లేదు అధికారులంటే భయం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ శాఖకు తెలియనిదా గ్రామ పాలకులకు కనబడనిదా అయినా మట్టిని దర్జాగా కాజేసి సొమ్ములు చేసుకుంటున్నారు. నడికూడ మండల కేంద్రంలో మొరం రాత్రి పగలు తేడా లేకుండా తవ్వకాలు జరిపి కోట్లు గాడిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిబంధనలకు పాతరేసింది. సర్వేనెంబర్ 271, 272, 273,274, లో తరతరాలుగా అనుభవిస్తున్న రైతుల భూముల్లో అడ్డగోలుగా మొరం తవ్వకాలు చేస్తున్నారని వాపోతున్నారు. తమ పొలాల్లో తవ్వకాలు జరపడం తెలుసుకున్న గ్రామ రైతులు మట్టి మాఫియాను అడ్డుకున్నారు. రాత్రి పగలు, తేడా లేకుండా ప్రొక్లైన్లతో మొరాన్ని తోడేస్తుంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలం కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో కంఠాత్మకూర్ గ్రామ శివారులోని బంటం చెరువు దళితులకు తరతరాలుగా సంక్రమిస్తూ వస్తున్న ఆస్తి ఉంది. కంటాత్మకురు గ్రామంలో ఉన్న రైతుల భూమిలో నిబంధనలకు పాతరేసి కొందరు దుండగులు మొరం తవ్వకాలు చేస్తున్నారు. అనుమతులు లేకుండా దర్జాగా మొరాన్ని భారీ ప్రోక్లన్లతో మట్టి మోరాన్ని నగరాలకు తరలిస్తున్నారు. తవ్విన మొరాన్ని రోజు వందలాది టిప్పర్లలో తరలించడంతో ఒకప్పుడు పచ్చని వార్థావరణంలో తలపించే ఈ ప్రాంతం ఇప్పుడు గుంతల మయంగా తలపిస్తోంది. మాఫియా దెబ్బకు గుట్టలు అన్నీ కనుమరగై ఎడారిగా మారుతోందని స్థానిక గ్రామస్థులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్, రెవిన్యూ అనుమతులు లేకుండా సర్కార్ ఖజానాకు, చుట్టుపక్క గ్రామాలు కౌకొండ సర్వాపూర్ కంటాత్మకూర్ గ్రామాల రైతులను గోస పుచ్చుకుంటున్నారని చెబుతున్నారు. అధికార పార్టీ అండదండలతోనే మొరాన్ని అక్రమంగా తరలిస్తున్నారని అడ్డుకునే ప్రయత్నం చేస్తే అధికారుల పేరుతో బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



# స్వయం ఉపాధిపథకాలు గ్రామీణ మహిళల ఎదుగుదలకు దోహదం

**- సంచార చేపలవిక్రయ వాహనం అందచేసిన ఎమ్మెల్యే**



**దేవరుప్పుల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

ప్రభుత్వం అమలుచేస్తున్న స్వయం ఉపాధిపథకాలు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతాయని ఎమ్మెల్యే యశ్వస్వినిరెడ్డి అన్నారు. సోమవారం దేవరుప్పుల మండలంలోని దుబ్బాతండా గ్రామానికి చెందిన భూక్య వెన్నెలకు పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంచార చేపలవిక్రయ వాహనాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వయంఉపాధి పథకాలు గ్రామీణ మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడతాయన్నారు. మహిళలు స్వయంఉపాధి ద్వారా కుటుంబాలను అభివృద్ధి పథంలో నడిపించగలరని ఆమె ధీమావ్యక్తం చేశారు. విశిష్ట అతిథిగా హాజరైన పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువత, మహిళలు ఉపాధి పొందేందుకు ఇలాంటి పథకాలను అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రజలపక్షాన నిలబడి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆమె అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి నాయక్ వాడి వసంత, పలుశాఖల అధికారులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ధారావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధారావత్ రాజేష్‌నాయక్, ప్రజాప్రతినిధులు, మండలఅధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రమాదవశాత్తు చెట్టుపైనుంచి పడి వ్యక్తిమృతి

**నర్మెట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



నర్మెట్ట మండలకేంద్రంలో కొబ్బరిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తూ పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన గూగులోతు సురేష్ (24) కొన్ని రోజులుగా నర్మెట్టలో తన భార్యతో ఇక్కడే కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని తెలిపారు. తాను కిరాయికి ఉంటున్న ఇంటివద్ద కొబ్బరి కాయలు తెంపడానికి ఆదివారం సాయంత్రం ఎక్కి ప్రమాదవశాత్తె జారీపడగ తలకు తీవ్రగాయం కావడంవల్ల సోమవారం ఎంజీఎం హాస్పిటల్ వరంగల్‌లో చికిత్స పొందుతూ చనిపోయాడని పోలీసుల తెలిపారు. మృతుని అన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు నర్మెట్ట పోలీసులు తెలిపారు. కాగా, మృతుడి భార్య అక్షర ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భవతి అని తెలిపారు.

# రహదారి మరమ్మతు చేయాలని ధర్నా

**- భారీగా నిలిచిన వాహనాలు**

**- రహదారి మరమ్మతులకు అధికారుల హామీ**



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట పట్టణంలో ప్రధానరహదారి నేషనల్ హైవే 365బి కొడవటూర్ కమాన్ నుండి ఎస్‌ఆర్ పెట్రోల్‌బంక్ వరకు నిత్యం దుమ్ము, ధూళితో పాటుగా పూర్తిగా గుంతలమయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని, ఈ రహదారిపై ప్రయాణించే వాహనదారులు ప్రాణ భయంతో ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో స్థానికులు ప్రధాన చౌరస్తాను మూడు గంటలపాటు ధర్నా రాస్తారోకో చేస్తూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రహదారిపై ఉన్న వాణిజ్య వ్యాపారులు, పట్టణ ప్రజలు, పట్టణంగుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల కారణంగా ఎగిసిపడుతున్న దుమ్ముధూళి వల్ల ప్రజలు పలు అనారోగ్య సమస్యలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ధర్నాలు నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో ఫైట్‌ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో మహాధర్నా జరిపారు. పట్టణ బంద్‌కి పట్టణప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు, రైతులు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిలువునిచ్చారు. ధర్నా నేపథ్యంలో నర్మేట సిఐ అబ్బయ్య, ఎస్సై ఎస్‌కే. హమీద్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఏఈ, డిఈను ఫోన్ ద్వారా సంప్రదించగా పదిరోజుల్లో రహదారి మరమ్మతులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అధికారుల హామీతో ధర్నాను తాత్కాలికంగా విరమించినట్లు వెల్లడించారు. రహదారి పనులు గడువులోగా పూర్తి చేయకపోతే మళ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఫైట్ ఫర్ బచ్చన్నపేట నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్, టిఆర్‌ఎస్, బిజెపి, సిపిఎం, పలు పార్టీల నాయకులు, నాయకులు మహాధర్నాలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనగామ జిల్లాలో ఈనెల 25వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఆయా గ్రామాలకు చెందిన కారోబార్లు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బకాయిపడిన మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించాలని, ఆన్‌లైన్‌లో నమోదు కాని సిబ్బందిని నమోదు చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జిఓ 51సవరించాలని పంచాయతీ సిబ్బందిని పిఆర్సి పరిధిలోకి తీసుకొని వేతనాలను పెంచాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని నూతనంగా వచ్చిన సర్పంచ్‌ల వేధింపులు తొలగింపులు ఆపాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను జిల్లాలోని పంచాయతీ సిబ్బంది అందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ డీఈ, ఏఈలపై చర్య తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన చింతరవి**



**దేవరుప్పుల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

పంచాయతీ రాజ్ డిఈ చారి, ఏఈ మహేష్‌లపై చర్య తీసుకోవాలని కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రవి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామపంచాయితీ కి సంబంధించిన ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ కు సంబంధిన ఫార్మేషన్ మెటల్ రోడ్డులతోపాటు ఇతర ఉపాధిహామీ పనులకు సంబంధించిన పనులను సర్పంచ్ చేయించాలని చట్టప్రకారం ఉన్నప్పటికీ ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈజీఎస్ అధికారులకు కూడా సమాచారం ఇవ్వకుండా పంచాయతీరాజ్ శాఖ పాలకుర్తి డిఈఈ చారి, దేవరుప్పుల మండల ఏఈ మహేష్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. వారి వ్యక్తిగత కమిషన్లకు ఆశపడి ప్రైవేటు వ్యక్తులకు పనులను అప్పగిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌కు ఫిర్యాదు చేసినట్టు ఆయన వెల్లడించారు. ఈ విషయంలో సంబంధితశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## క్షౌరవృత్తిదారుల సమస్యల పరిష్కారంకోసం మంత్రి పొన్నంకు వినతి

**జనగామ టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో క్షౌర(మంగళ)వృత్తిదారుల ప్రధాన సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో బీసీ సంక్షేమశాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని బడ్జెట్ సమావేశాల సందర్భంగా మర్యాదపూర్వకంగా తెలంగాణ క్షౌరవృత్తిదారుల సంఘం కమిటీ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అభినాష్, చేర్యాల రాకేష్ కలిసారు. ఈసందర్భంగా రాష్ట్రంలో మంగళవృత్తిదారుల ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌కి సంబంధించి కాంగ్రెస్‌పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో చెతివృత్తులకు పొందుపరిచిన అంశాలను ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. నాయిబ్రాహ్మణ ఫేడరెషన్‌కు ఈ ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, ఫెడరేషన్ చైర్మేన్‌తో పాటు పాలకమండలిని ఏర్పాటు చేసి సొసైటికి పదిహేనులక్షలు, సబ్సిడీ ఋణాలు, వృత్తి రక్షణకు చట్టం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## వదూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండలం బచ్చుతండా గ్రామానికి చెందిన తేజావత్ లలిత రాజు కుమారుడు లింగన్న-అంజలిల వివాహ వేడుకలకు, కొండాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు రాజబోయిన రజిత వెంకటేశ్వర్లు కుమారుడు సాయి కిరణ్ ప్రవళిక వివాహ వేడుకలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ వివాహానికి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, నల్లబెల్లి మండల మాజీ పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ తక్కలపల్లి మోహన్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ దస్రు, సర్పంచ్ జాటో రవి, మాజీ సర్పంచులు గూబ రాజు, జాటోత్ తిరుపతి, కన్నయ్య, మాజీ ఎంపీటీసీ అజ్మీర సామ్యలతో పాటు ఆయా గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# బియ్యం గింజలతో దుద్దిళ్ళ శ్రీను బాబు చిత్రపటం

**మహదేవపూర్**

**యువకుడి వినూత్న అభిమానం**

మహదేవపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శ్రీనుబాబుపై తన అపారమైన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నాడు మహదేవపూర్‌కు చెందిన యువకుడు కాత్రేవుల నవీన్ యాదవ్. బియ్యం గింజలతో ప్రత్యేక చిత్రపటాన్ని రూపొందించి, స్థానికుల మనసులను కైదీకరించాడు. ఈ చిత్రం స్థానికంగా విశేష స్పందన రేపింది. వినూత్న ఆర్ట్‌లో అభిమాన వ్యక్తీకరణపాలతో అభిషేకం చేసినా, రక్తంతో బొమ్మ గీసినా, బియ్యం గింజలతో చిత్రం వేసినా – ఇవన్నీ తన అభిమానానికి ప్రతీకాలేనని నవీన్ యాదవ్ తెలిపారు."నా అంతం వరకు నా ప్రయాణం మీతోనే" అంటూ తన అభిమానాన్ని గట్టిగా వ్యక్తం చేశాడు. ఈ చిత్రం దుద్దిళ్ళ శ్రీను బాబు ఇమేజ్‌ను ఖచ్చితంగా పునరావృతం చేసి, అందరినీ ఆకట్టుకుంది.




**కాంగ్రెస్ యువజన విభాగం ఆధ్వర్యంలో...:** ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అనుబంధ యువజన విభాగం తరఫున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, నవీన్‌కు అభినందనలు తెలిపారు. అందరూ ఈ వినూత్న అభిమానా న్ని ప్రశంసించారు. ఈ ప్రత్యేక చిత్రపటం మహదేవపూర్ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. యువతలో రాజకీయ నాయకులపై ఉన్న అభిమానాన్ని ఇలాంటి సృజనాత్మక చిత్రణలు పెంచుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## పెద్దతుండ్లలో గ్రామసభ

**వేసవి నీటి సమస్యలపై చర్యలు**

మల్హర్ రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయతీ ఆవరణంలో సోమవారం సర్పంచ్ బండారి నర్సింగ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న సమస్యలను చర్చించారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పారిశుధ్య సమస్యలు, త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని సర్పంచ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, ఉపసర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్, రాజమోళి, సమ్మక్క, కేశవ చారి, శ్రీవాణి, సంధ్యారాణి, గ్రామ పెద్దలు, యువకులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘం సభ్యులు, సిఏలు పాల్గొన్నారు.

## ఉద్యమ కారులను ఆదుకుంటామనే ప్రకటన హర్షనీయం

మల్హార్ రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఉద్యమకారుల హామీలను నెరవేర్చుతామని, అందుకు ఈ నెలాఖరులోగా సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఇటివల నిజామాబాద్‌లో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌లు ప్రకటన చేయడం హర్షనీయమని టియూఎఫ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలకేంద్రమైన తాడిచెర్లలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులను ఆదుకుంటామని మానిఫెస్టోలో ఆరు గ్యారంటీల్లో ఆరవ హామీగా ఉద్యమకారుల అంశాన్ని పెట్టి, నేడు అమలు చేయడానికి ఒక ప్రత్యేక సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్‌లు ప్రకటన చేయడం పట్ల ఉద్యమ కారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్లుగా టియూఎఫ్ ఫోరం అధ్యక్షుడు చీమా శ్రీనివాస్ నేతృత్వంలో అనేక పోరాటాలు, విజ్ఞప్తుల తర్వాత ప్రభుత్వం గుర్తించేందుకు ప్రకటన చేయడం హర్షనీయమని, సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమంలో భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫెస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కేబినెట్ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. టియూఎఫ్ మండల అధ్యక్షులు బూడిద సతీష్, ఉద్యమకారులు బడితల వెంకటస్వామి, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్య, ఆకుల రాజేశం, ఆకుల సదానందం, మద్దుల విజయ, జునగరి పద్మ, సమ్మయ్య, రవి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## వినోద్‌ను పరామర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు

మహాముత్తారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



హన్మకొండలోని చక్రవర్తి హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన క్రీ.శే.జాడి కీర్తిబాయి కుమారుడు వినోద్‌ని సోమవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శించారు. వైద్యులతో చర్చించి మెరుగైన చికిత్సలు సూచించారు. ఈ సందర్భంగా వినోద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న శ్రీను బాబు, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. శ్రీను బాబు వెంట మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్ కూడా ఉన్నారు. ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి, వినోద్ వేగంగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జెడ్పీ పాఠశాలలకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ

కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



కాటారం మండలంలోని అన్ని జెడ్పీ పాఠశాలలు, కేజీబీవీ కాటారంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ది ఫైనల్ టచ్ ఓఈటి అకాడమీ సీఈవో వావిళ్ళ సాజన్ ప్రారంభించారు. ఒడిపిలవంచ గ్రామానికి చెందిన వావిళ్ళ దేవమ్మ దుర్గయ్యల పుత్రుడైన వావిళ్ళ సాజన్, మండలంలోని అన్ని జెడ్పీ పాఠశాలలు, కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సాజన్, "విద్యార్థులు పరీక్షా సమయంలో ఒత్తిడికి గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో కాటారం మండల విద్యార్థులు ప్రత్యుత్తమ ప్రతిభను చాటాలి" అని సూచించారు. ఓఈటి అకాడమీ ఇంచార్జ్ ఆత్కూర్ విజయ్ మాట్లాడుతూ, "విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలన్నారు. రెండింటిలోనూ సమతుల్యత పాటించి ముందుకు సాగాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒడిపిలవంచ గ్రామ యువకులు కలకోట రవి, వావిళ్ళ గణేష్, వడ్లకొండ రాజస్వామి, ఆత్కూరి సాయికిరణ్, పొట్ట ప్రభాస్, నక్క ప్రేమస్, ఆత్కూరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ ప్రతి వాహనదారుడి ప్రాణరక్ష

**నో హెల్మెట్ నో ఫ్యూయల్**

మలహార్ రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామంలో సోమవారం కొయ్యూరు ఎస్సై 2 రాజన్ కుమార్ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ..ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. అదే విధంగా మద్యం, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారుడికి మాత్రమే కాకుండా ఎదుటి వ్యక్తి ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పు కలుగుతుందని స్పష్టం చేశారు. పెట్రోల్ బంకుల్లో ఖనో హెల్మెట్ నో ఫ్యూయల్ఖ విధానం అమలు...జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పెట్రోల్ బంకుల్లో ఖనో హెల్మెట్ నో ఫ్యూయల్ఖ విధానం కఠినంగా అమలు చేస్తున్నామని, హెల్మెట్ లేని వాహనదారులకు ఇంధనం లభించదని ఎస్ఐ తెలిపారు. ఈ చర్య ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో సమ్మర్ వాటర్ యాక్షన్ ప్లాన్

**దంతాలపల్లి, బొప్పారంలో నీటి కొరత పరిష్కారానికి చర్యలు**

**వాటర్ ట్యాంకుల సందర్శన**

**ఆర్ బ్ల్యూఎస్ ఏఈతో సమీక్ష**

కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



దినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దంతాలపల్లి, శ్రీనివాస కాలనీ, బొప్పారం ప్రాంతాల్లో వేసవికాలం నీటి కొరత దృష్ట్యా సమ్మర్ వాటర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ముఖ్యమైన చర్యలు చేపట్టారు. సోమవారం మిషన్ భగీరథ ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ తో కలిసి వాటర్ ట్యాంకుల సందర్శణ జరిగింది. వీటిలో దంతాలపల్లి మరియు బొప్పారంలో నూతన బోర్లు స్థాపనకు అవసరమైన చర్యలు చర్చించగా, ఏఈ శ్రీమాన్ ఈ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర రెడ్డి, ప్రధానంగా పాల్గొన్నారు. మిషన్ భగీరథ ఏఈ, ఉప సర్పంచ్ సర్పంచ్ కొర్రల్ల రాజయ్య, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, బాల్నే ప్రవీణ్, కొడపాక సమ్మయ్య, ఎల కిష్టయ్య, యూత్ మెంటెనర్ రాజశ్రీ తదితరులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు మొత్తం పాల్గొన్నారు.

## మిత్ర బృందం ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో జాగృతి మిత్ర బృందం ఆధ్వర్యంలో మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. గ్రామానికి చెందిన శ్రీరామోజు ఉపేంద్రచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అతని కుమారుడు వేణు జాగృతి మిత్ర బృంధానికి చేదోడు వాదోడుగా ఉంటూ సభ్యునిగా ఉన్నాడు. ఈ మేరకు మిత్రుని తండ్రి అకాల మరణం పట్ల వారు విచారణ వ్యక్తం చేశారు. వారు తమవంతు సహాయంగా మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మంగ రాజు, శ్రీను, వీరేంద్రనాథ్, రామకృష్ణ, రాజు, రమేష్, అజయ్, నవీన్, రాజేష్, సందీప్, జయపాల్, నవీన్, బాను, దిలీప్, కుమారస్వామి, ప్రభాకర్, సునీల్, కర్ణాకర్, భవాణి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలర్‌కు ఘన సన్మానం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ ని నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన నర్సంపేట మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డు నుండి విజయ్ కౌన్సిలర్ గా గెలుపొందారు. ఈ మేరకు చెన్నారావుపేట మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు సమ్మెట బిక్షపతి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలి అన్నారు. సమస్యల పరిష్కారానికి ధనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎర్ల మల్లయ్య, మురారి రవి, మురారి శంకర్, ఎర్ల కుమారస్వామి, వనపర్తి లక్ష్మణ్, కందికొండ విజయ్, రాచకొండ శ్రీనివాస్, వరంగల్ అండర్ రైల్వే గేట్ నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు వనపర్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే రవాణా సౌకర్యం, ఉచిత వైద్యం, మందులు, ప్రభుత్వం అందిస్తుందన్నారు. పుట్టిన పసిపాపకు గంటలోపు మురిపాలు పట్టించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించే విధంగా చేయాలన్నారు. గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. వేసవిలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని వెళ్లాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు సునిత, రజిత, కత్తి సరస్వతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో బహుజనులపై దాడి చేసి పసికందును చిదుమేసిన అగ్రకుల్లాల నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ నల్లబెల్లి మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో బహుజనులపై దాడి చేసి సభ్య సమాజం సిగ్గుపడే విధంగా తీవ్రంగా హింసించి రెండు నెలల పసికందును చిదివేసిన అగ్రకులాల పెత్తందారులపై హత్యా నేరం నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బహుజన మండల అన్న జాతరలో అగ్రకులాల పెత్తందారుల పెత్తనం ఏమిటని ఆయన సూటి ప్రశ్న వేశారు. లక్షల మంది భక్తులు దర్శించుకునే



బహుజన జాతరలో ప్రతి భక్తుని దగ్గర 100 రూపాయలు వసూలు చేస్తూ రసీదు ఇవ్వకుండా దందా చేస్తుంటే పోలీసులు ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు ఏమి చేస్తుందన్నారు. 100 రూపాయలకు రసీదు అడిగినందుకు కీర్తి అనే మహిళపై ఆమె తల్లి చంద్రకళపై దాడి చేసి దర్శనం చేసుకోకుండా బయటకు పంపించడమే కాకుండా ప్రశ్నించిన కీర్తి సోదరుడైన గణేశుని కొబ్బరికాయల గదిలో బంధించి మూడు గంటల పాటు కొందరు దెబ్బలు కొడుతుండగా తప్పు అయ్యిందని వేడుకున్న వదలకుండా చిత్రహింసలకు గురి చేశారన్నారు. తన రెండు నెలల పసికందును దాడి చేస్తున్న వారి కాళ్లపై వేసిన కనికరించకుండా పసికందును కాళ్లతో తొక్కి తన్ని బయటకు విసిరివేయడం దుర్మార్గమైన చర్యని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కింద పడిపోయిన పసిపాప చనిపోయిందని బాధితులు చెబుతుంటే ఆ సంఘటనను పట్టించుకోకుండా అగ్రకుల రాక్షసత్వం ఎంత భయానికంగా ఉందో బహుజనులు ఆలోచించాలన్నారు. ఇలాంటి ఆటవిక చర్యకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి మరో మారు ఇలాంటి దాడులు జరగకుండా పక్క చట్టాలు తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు, అన్నగారిని వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, రజక సంఘం మండల అధ్యక్షుడు ధర్మారపు సాంబయ్య, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్ నాయకులు బొడిగ సమ్మయ్య బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు మాటూరి హరీష్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై బాలికలకు అవగాహన



నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాదులు డి సాంబయ్య ఎం రమేష్, తో పాటు లోక్ అదాలత్ సభ్యులు ఎస్.కె రహీమొద్దీన్ టి సునీత బాలికలకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేక అధికారి సునీత అధ్యక్షతన చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ. సమాజంలో జరిగే బాల్యవివాహాలతో పాటు బాల కార్మికుల వ్యవస్థ, వరకట్న చట్టం,పోస్కో చట్టం గురించి బాలికలకు అవగాహన కల్పించారు. బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండి వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలని సూచించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని వారు విద్యార్థులకు సూచించారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో కష్టపడి ఇష్టంగా చదువుకొని ఎలాంటి ఒత్తిళ్లకు లోన్ కాకుండా అధిక ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎల్ఎస్ఏ నర్సంపేట సభ్యురాలు కే ప్రతిభ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెరుగు లక్ష్మణయ్య, పెరుగు బిక్షపతి తండ్రి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం శనిగరం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ భాస్వరాజుల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వీరి కుటుంబ సభ్యులను, నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు బూర రాములు తండ్రి బూర పెద్ద సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించారు. ఈ పరామర్శలో ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి,నల్ల బెల్లి మండల మాజీ పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్, మాజీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పారపు రాంబాబు, ఉట్కూరి అశోక్, సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్, సట్ల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, యూత్ అధ్యక్షులు మొట్టే గణేష్, ముట్నేని చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలకు అన్ని రకాల వసతులు కల్పించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

నర్సంపేట బాలికల పాఠశాలకు అన్ని రకాల వసతులు కల్పించాలని ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్‌లు అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి గర్ల్స్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలను ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదేవిధంగా అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థులకు కనీసం క్లాసు రూమ్ లేకపోవడం వలన ఇప్పటికే వారు చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని ఆ విద్యార్థులకు క్లాస్ రూములు నిర్మించాలని కోరారు. అదేవిధంగా సుమారు నాలుగు మంది విద్యార్థులు చదువుతున్న ఆ ప్రభుత్వ పాఠశాలలో



టాయిలెట్స్ లేకపోవడం అనేది సిగ్గుచేటు అని అన్నారు. అదేవిధంగా ఉన్నటువంటి టాయిలెట్స్‌కు శుభ్రం లేకపోవడం కారణంగా ఉన్నవాటికి డోర్లు కూడా లేనటువంటి పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా నీళ్లు వృధాగా పోతూ ఆట స్థలంలోకి వచ్చి ఆటస్థలమంతా కూడా బురదమయంతో ఉన్నది కనీసం ఆ నీరు అంతా కూడా భూమిలోనికి ఇంకేటట్లు ఇంకుడు గుంతలు నిర్మించాలని కోరారు. విద్యార్థులకు సరిపడా ఫ్యాన్లు లేవని మండిపడ్డారు ఒక్కో క్లాస్ రూముకు నాలుగు ఫ్యాన్లు ఉండేవి కానీ అందులో ఒక ఫ్యాన్ మాత్రమే ఉందని దీని వలన విద్యార్థులు రాబోయే ఎండాకాలంలో నానా అవస్థలు పడే అవకాశం ఉందని అన్నారు. సెవెంత్ క్లాస్ విద్యార్థులకు డిజిటల్ ప్రొజెక్టర్ ఉన్నా కూడా అది ఉపయోగం లేనిదిగా అక్కడ ఉన్నదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అనేక సమస్యలతో నర్సంపేట గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాల విలయతాండవం చేస్తుందని అన్నారు. తక్షణమే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి నర్సంపేట గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రధానంగా విద్యార్థులకు మూత్రశాలలు నిర్మించాలని అన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరుణ్ తేజ్, తరుణ్, చరణ్, జాన్, వర్షిత్, పల్లవి, సుగుణ, మానస, అఖిల తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాదులకి పర్యటనలే గాని అభివృద్ధి ఎక్కడ..?

### బడే నాగజ్యోతి ఘాటు విమర్శలు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** నీళ్లు, నిధుల కోసమే తెలంగాణను సాధించుకున్నామని, కానీ ప్రస్తుతం ప్రజలకు న్యాయం జరగడం లేదని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల దేవాదుల ప్రాజెక్టు పర్యటన నేపథ్యంలో సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం దేవాదుల పర్యటనతో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదని, పర్యటనల పేరుతో ప్రజాధనం వృథా అవుతోందని అన్నారు.సీఎం హోదాలో ఇప్పటికే మూడుసార్లు దేవాదుల ప్రాజెక్టును సందర్శించినా అభివృద్ధి కనిపించడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన అభివృద్ధి ఏంటో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధానంగా మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే జరిగిందని, ములుగును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి అభివృద్ధికి నాంది పలికారని పేర్కొన్నారు. అలాంటి కేసీఆర్‌ను విమర్శించే అర్హత సీఎం రేవంత్ రెడ్డికి లేదని వ్యాఖ్యానించారు.ఏజెన్సీ ప్రాంతంలోని ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలను స్థానిక మంత్రి సీతక్క పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యాటక శాఖ కేటాయిస్తే బాగుంటుందని ఎద్దేవా చేశారు. ములుగు జిల్లా ప్రజల పట్ల కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని నాగజ్యోతి హెచ్చరించారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలను ప్రజల ముందుకు తీసుకువస్తానని తెలిపారు.

**సాగునీటి కోసం డిమాండ్..**

గంగారం, కొత్తగూడెం మండలాలకు పాకాల వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు. రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రామప్ప చెరువుకు దేవాదుల నీటిని లిఫ్ట్ ద్వారా అందిస్తున్న తరహాలోనే పాకాల వద్ద మరో లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని సూచించారు.ఏటూరునాగారం, మంగపేట, తాడువాయి మండలాలకు కన్నాయిగూడెం మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ నుంచి కాలువల ద్వారా సాగునీరు అందించాలని కోరారు. కాలువల ద్వారా సాధ్యం కాకపోతే లిఫ్ట్ ద్వారా నీటిని అందించాలని డిమాండ్ చేశారు.

**అంచనాల పెంపుపై విమర్శలు..**

దేవాదుల ప్రాజెక్టు పనుల్లో కమిషన్ల కోసమే అంచనా వ్యయాన్ని భారీగా పెంచారని నాగజ్యోతి ఆరోపించారు. రూ.6 వేల కోట్లతో ప్రారంభమైన పనులను ప్రస్తుతం రూ.18,500 కోట్లకు పెంచడం వెనుక స్వార్థ రాజకీయాలు ఉన్నాయని విమర్శించారు. సమ్మక్క బ్యారేజ్ ద్వారా ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, ఆకుతోట చంద్రమౌళి, మాజీ ఎంపీటీసీలు అనుముల సురేష్, పోరిక విజయరాం నాయక్, వెలిశాల స్వరూప, నాయకులు దుడబోయిన శ్రీనివాస్ యాదవ్, వంజాల సత్యనారాయణ, కొమరం సిద్ధు, తదితరులు పాల్గొన్నారు

# దేవాదుల ఘనత కాంగ్రెస్‌దే

### బీఆర్ఎస్‌పై నిప్పులు జరిగిన రేగా కళ్యాణి.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** దేవాదుల ప్రాజెక్టును మంజూరు చేసి నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందని ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి పేర్కొన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడకుల అశోక్ సూచనల మేరకు ఈ సమావేశం నిర్వహించారు.దేవాదుల ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ప్రారంభించి రైతులకు నీరందించే దిశగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని రాష్ట్ర ప్రజలకు తెలుసని పేర్కొన్నారు.అయినప్పటికీ ఆ అంశంపై బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడూ స్పష్టత ఇవ్వలేదని విమర్శించారు. గతంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలనలో ములుగు జిల్లాకు సరైన ప్రాధాన్యం దక్కలేదని అన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, నియంతృత్వ పాలనకు తావులేదని చెప్పారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదుల ప్రాజెక్టు పనులకు నిధులు మంజూరవుతున్నాయని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో గోదావరి జలాల కోసం రూ.200 కోట్ల వరకు నిధులు కేటాయించారని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో అభివృద్ధికి అడుగులు.**

ఏటూరునాగారం బస్‌డిపో మంజూరు, ములుగు బస్‌స్టాండ్ నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. రైతులకు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని చెప్పారు.దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టులపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ముందుగా తమ పాలనలో చేసిన పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ములుగు జిల్లాకు చేసిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రాజెక్టులు నిర్మించి రైతులకు నీరందించినది కాంగ్రెస్ పార్టీనేనని, ప్రజల ప్రయోజనాలకే ప్రభుత్వం పనిచేస్తోందని రేగా కళ్యాణి స్పష్టం చేశారు.

# మత్స్యకారులకు సబ్సిడీ పై మోటార్ సైకిల్, ఐస్‌బాక్స్

### అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని

### జిల్లా మత్స్య శాఖ అధికారి.

**ములుగు, ప్రభాత వార్త.** ములుగు జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, గిరిజన మత్స్యసంఘాలు, మత్స్య మార్కెటింగ్ సభ్యులు, మత్స్యకారులు మత్స్య కృషీవలులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి "మోటార్ సైకిల్ విత్ ఐస్ బాక్స్ పథకం" కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి తెలిపారు.ఈ పథకం ద్వారా చేపల రవాణా సౌకర్యం మెరుగుపరచడం లక్ష్యంగా మోటార్ సైకిల్‌కు ఐస్‌బాక్స్ అమర్చిన యూనిట్లు సబ్సిడీపై అందజేయనున్నారు. మొత్తం 13 యూనిట్లు మంజూరు చేయనున్నారు.

**సబ్సిడీ వివరాలు:** జనరల్ 7 యూనిట్లు – 40 శాతం సబ్సిడీ యూనిట్ విలువ: ..75,000 ప్రభుత్వ సహాయం: ..30,000 లబ్ధిదారుడి వాటా: ..45,000మహిళలు: 2 యూనిట్లు– 60 శాతం సబ్సిడీ యూనిట్ విలువ: ..75,000 ప్రభుత్వ సహాయం: ..45,000 లబ్ధిదారుడి వాటా: ..30,000ఎస్సీ: 2 యూనిట్లు – 60 శాతం సబ్సిడీ యూనిట్ విలువ: ..75,000 ప్రభుత్వ సహాయం: ..45,000 లబ్ధిదారుడి వాటా: ..30,000ఎస్టీ: 2 యూనిట్లు – 60 శాతం సబ్సిడీ యూనిట్ విలువ: ..75,000 ప్రభుత్వ సహాయం: ..45,000 లబ్ధిదారుడి వాటా: ..30,000

**అర్హతలు:** పాన్ కార్డు,మత్స్యసంఘ సభ్యత్వ నంబర్ లేదా గుర్తింపు కార్డు,ఫార్మర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, చేపల కొనుగోలు–అమ్మకాలు నిర్వహిస్తూ ఉండాలి,ఆధార్ కార్డు,డ్రైవింగ్ లైసెన్స్,కుల ధృవీకరణ పత్రం, ధరఖాస్తు పత్రం (జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో లభ్యం) ఈ పథకం కింద జనరల్ వర్గానికి 40 శాతం మహిళలు, ఎస్సీ ఎస్టీ వర్గాలకు 60 శాతం సబ్సిడీ అందజేయబడుతుంది.ఆసక్తి గల అర్హులైన మత్స్యకారులు మార్చి 2, 2026 లోపు ములుగు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి కోరారు.




# పుష్కరాలకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** రాబోయే గోదావరి పుష్కరాలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ..శైలజ రామయ్యర్.. ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.పారిశుద్ధం, త్రాగునీటి సౌకర్యం, వైద్య శిబిరాలు, గజ ఈతగాళ్ల నియామకం, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.జిల్లాలో పుష్కరాల నిర్వహణకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ వివరించారు. మంగపేట, ముళ్ళకట్ట, రామన్నగూడెం, అంకన్నగూడెం ప్రాంతాల్లో మొత్తం నాలుగు పుష్కర ఘాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# వేసవికి నిరంతర విద్యుత్ సరఫరాకి సిద్ధం

### ఎస్ ఈ ఏ.ఆనందం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** రాబోయే వేసవిలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ. ఆనందం తెలిపారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగం గత ఏడాది మార్చి నెలలో 5,816 మెగావాట్లుగా ఉండగా, ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నాటికి 5,904 మెగావాట్లకు చేరినట్లు వెల్లడించారు. రానున్న వేసవిలో పీక్ డిమాండ్ ఎంత పెరిగినా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.వేసవి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రాంతాల్లో లోడ్ పెరుగుదల అంచనాల మేరకు ఓవర్‌లోడ్ అవుతున్న పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచినట్లు తెలిపారు. అదనంగా 49 కొత్త పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో రెండు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఇక విద్యుత్ సరఫరా బలోపేతానికి ఏడు కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సరఫరా నాణ్యత మెరుగుపరిచేందుకు 27.35 కిలోమీటర్ల మేర 33/11 కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.వేసవికాలంలో వినియోగదారులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేస్తున్నారని, ఎటువంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా చర్యలు తీసుకున్నామని సూపరింటెండింగ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.

# దళితులపై దాడులు హేయమైన చర్య : నర్సింహారావు



**మంగపేట ఫిబ్రవరి23, ప్రభాతవార్త.** అణగారిన వర్గానికి చెందిన పచ్చి బాలెంతరాలును కొట్టి 2 నెలల పసి పాప హత్యకు కారణమైన కుల హంకార నిందితులను కఠినంగా శిక్షించాలి పోలీసుల నిర్లక్ష్యం మే పసి పిల్ల మరణానికి కారణం. 50లక్షల రూపాయలు పరిహారం కుటుంబానికి ఇవ్వాలి ఏజెన్సీ దళితుల సేవా సంఘం ములుగు జిల్లా కార్యదర్శి కోయల నర్సింహారావు నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో రజక వర్గానికి చెందిన పచ్చి బాలెంతను అనుచితమైన విధంగా కొట్టి 2నెలల చిన్నారి ప్రాణాలను కూడా తీయడం ఇది అగ్రకుల దౌర్జన్యం హత్యకాండ అని ఏడిఎస్ఎస్ ములుగు జిల్లా కార్యదర్శి కోయల నర్సింహారావు అన్నారు. ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల పెత్తందారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరలో వారి ఆర్థిక అరాచకత్వాన్ని అక్రమ వసూళ్లను ప్రశ్నించి నందుకు చాకలి కుటుంబానికి చెందినవారిని వారి పైన అన్యాయంగా అక్రమంగా మహిళలని చూడకుండా దౌర్జన్యంగా దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టడం జరిగిందనికోయల నర్సింహారావు అన్నారు.ఈ క్రమంలోనే వారి కూతురు రెండు నెలల పసిపాపను కాలితో తన్నడం వల్లన చిన్న పాప ఆ సంఘటనలో మృతి చెందడం జరిగిందని వారు అన్నారు.ఈ విషయాన్ని అంతా గమనిస్తూ పోలీసులు ఏమి తెలియనట్టుగా విహరిస్తూ అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతూ నిర్లక్ష్యంగా పోలీసులు ఉన్నారు ఉంటున్నారు. గొడవను ఆపే ప్రయత్నం చేయలేదని కూడా అన్నారు.పోలీసులే ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడం వల్లే ఒక చిన్నారి ప్రాణం పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.దానికి గల ప్రధాన కారణం దాడికి పాల్పడిన వారు అగ్రకులానికి చెందిన వారే కావడం గమనార్హం బాధితుల పక్షాన నిందితుల పైన కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం గా వ్యవహరించడని పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ఉందని ఏ డి ఎస్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కోయల నర్సింహారావు అన్నారు.కనీస భద్రతా చర్యలు తీసుకోకుండా అధికారుల కనుసన్నల్లోనే అగ్రకులానికి చెందిన నేరస్థులకు వత్తాసు పలకడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. ఇది ఎస్సి ఎస్టీ ప్రివేన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్ట్ 1989 ఉల్లంఘనకు స్పష్టమైన ఉదాహరణ.ఈ ఘటన హత్యకు సమానమైన సామాజిక నేరం అని కోయల నర్సింహారావు అన్నారు.అణగారిన దళితుల ప్రాణాల పట్ల ఉన్న పాలనా నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతుందని వారు అన్నారు.కులవ్యవస్థ ఇంకా కొనసాగుతుందనే భయంకర వాస్తవానికి ఇది నిదర్శనం ఇప్పటివరకు ఒక్క అగ్రకుల నేరస్తుడిని కూడా అరెస్ట్ చేయలేదని అన్నారు.ఎస్సి ఎస్టీ పోయే చట్టం కింద కేసు నమోదు చేయాలి.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ఇది రాజ్యాంగ ద్రోహం తప్ప మరొకటి కాదని వారు అన్నారు..ఈ ఘటనపై ఎస్సి ఎస్టీ పోయే యాక్ట్ లోని సంబంధిత సెక్షన్ల కింద తక్షణమే కేసు నమోదు చేయాలి. అగ్రకులానికి చెందిన నేరస్థులందరినీ వెంటనే అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబానికి కనీసం రూపాయలు 50 లక్షల పరిహారం వెంటనే చెల్లించాలి. సంబంధిత పోలీసు రెవెన్యూ మున్సిపల్ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ఈ ఘటనపై న్యాయ విచారణ జ్యుడిషల్ ఎంక్వయిరీ ప్రకటించి అణగారిన దళితుల ప్రాణాలు చవకగా మారిన ఈ వ్యవస్థపై మౌనంగా ఉండకుండా ప్రజాస్వామిక వాదులు మేధావులు స్పందించాలని న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రజాస్వామ్య ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటలకు సిద్ధం కావాలచ్చిన పరిస్థితితులు చేపట్టడం జరుగుతుందని ఏ డి ఎస్ ఎస్ జిల్లా కార్యదర్శి కోయల నర్సింహారావు అన్నారు.

# ఉచిత కంటి శిబిరంతో ఎదల జీవితాల్లో వెలుగులు

**భూక్య జంపన్న**



**ములుగు ప్రభాత వార్త,** పేద,మధ్యతరగతి ప్రజలకు కంటి చూపు అందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం మరోసారి విజయవంతమైంది.సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలుస్తున్న భూక్య జంపన్న ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ విడత మెగా ఉచిత కంటి శిబిరం ద్వారా కంటి ఆపరేషన్ చేయించుకున్న లబ్ధిదారులు సురక్షితంగా ములుగు చేరుకున్నారు.శుక్రవారం నిర్వహించిన శిబిరంలో ఎంపికైన ములుగు నియోజకవర్గ ప్రజలను చికిత్స కోసం హైదరాబాద్కు తరలించి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఆదివారం ఆపరేషన్లు విజయవంతంగా పూర్తికాగా లబ్ధిదారులు ఆరోగ్యంగా స్వగ్రామాలకు చేరుకున్నారు.ఏళ్లుగా కంటి సమస్యలతో బాధపడుతున్న పలువురు పేద కుటుంబాలకు ఈ శిబిరం ఆశాకిరణంగా నిలిచింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆపరేషన్ చేయించుకోలేకపోయిన వారికి ఉచితంగా చికిత్స అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవే తన లక్ష్యమని, కంటిచూపు కోల్పోయిన వారి జీవితాల్లో వెలుగు నింపడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా మని తెలిపారు. ములుగు నియోజక వర్గంలో ఇప్పటివరకు నిర్వహించిన 25 విడతల ఉచిత కంటి శిబిరాల ద్వారా అనేక మంది లబ్ధిదారులకు చూపు అందించడంతో ప్రజలు, స్థానిక నాయకులు అభినందిస్తున్నారు.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

గాంధీనగర్ సర్పంచ్ బానోత్ నిర్మల

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని గాంధీనగర్ గ్రామంలో, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినంద నీయమని సర్పంచ్ భానోతు నిర్మల వెంకన్న అన్నారు. సోమవారం నాడు గ్రామంలో సర్పంచ్ నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ మేనేజర్ రాములు, గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాంధీనగర్ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న మాట్లాడుతూ, గాంధీనగర్ గ్రామంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ సేవలు ఎంతో ప్రశంసనీయమని గ్రామంలో పాఠశాలకు మరమ్మతులు మరియు డేస్క్ బెంచీలు కుర్చీలు టేబుల్ లను అందించడం జరిగిందని అదే అదేవిధంగా గ్రామస్తులకు శుద్ధ జలాలను అందించడానికి ప్రత్యేకంగా బోర్వెల్ తో పాటు షెడ్ నిర్మాణం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామస్తులకు త్వరలోనే వాటర్ ప్లాంట్ అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. నిరుపేద ముగ్గురు వితంతు మహిళలకు స్వయం ఉపాధి వ్యాపారం ఏర్పాటు చేసుకోవడానికి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అదేవిధంగా గాంధీనగర్ గ్రామాన్ని దత్తత తీసుకొని మరిన్ని అభివృద్ధి పనులతో ముందుకు రావాలని యూనిట్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను కోరారు. అనంతరం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ కందూరి,రాములు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి మా సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని త్వరలోనే మరిన్ని సేవలతో గ్రామ అభివృద్ధిలో పాల్పంచుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, గ్రామ కార్యదర్శి భారతి, వార్డు సభ్యులు, లాకావత్ ఈర్య, మాలోత్ శంకర్, లిక్కి కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, గ్రామం పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది



# ఏటూర్‌నాగారం వార్త

## సీఎం కప్‌లో సత్తా చాటిన ములుగు క్రీడాకారులు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించిన ప్రతిష్టాత్మక "చీఫ్ మినిస్టర్ కప్ 202526" రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ములుగు జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరచి మొత్తం 12 పతకాలు సాధించారు.రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 17 నుంచి 23 వరకు నిర్వహించిన పోటీల్లో జిల్లాలోని వివిధ మండలాల క్రీడాకారులు ఉత్సాహం గా పాల్గొన్నారు. అథ్లెటిక్స్ పోటీలు జీఎంసీ స్టేడియంలో, కరాటే మరియు తైక్వాండో పోటీలు గచిబౌళి స్టేడియంలో నిర్వహించారు. అథ్లెటిక్స్‌లో పతకాలు:ఎ. గోపిచంద్ (అంకన్నగూడెం) షాట్‌పుట్‌లో రజత పతకం, జావెలిన్ త్రోలో రజత పతకం.బి. అంజి (వెంకటాపురం) లాంగ్ జంప్‌లో కాంస్య పతకం.జి. బచ్చి ( బందారుపల్లి టీజీఆర్ఎస్) 60 మీటర్ల పరుగులో కాంస్య పతకం.జె. రాగూర్ (మల్లంపల్లి టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్) కిడ్స్ జావెలిన్ త్రోలో రజత పతకం.కరాటేలో పతకాలు:జి. గణేష్ కాంస్య పతకం, కె. వర్షిత్ రజత పతకం (కేడెట్ బాలురు +63 కేజీ),బి. అన్వేష్ రజత పతకం (కేడెట్ బాలురు +57 కేజీ), జి. హర్షవర్ధన్ స్వర్ణ పతకం (కేడెట్ బాలురు -63 కేజీ)తైక్వాండోలో పతకాలు:ఎస్. ద్వారక్ రెడ్డి స్వర్ణ పతకం, ఎస్. రీనా - రజత పతకం సాధించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి జిల్లాకు పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ అభినందించారు.ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా శిక్షకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 51 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.అందిన ఫిర్యాదుల్లో భూ సమస్యలు - 15, ఇందిరమ్మ ఇళ్లు - 7, ఉపాధి అంశాలు - 6, పెన్షన్లు - 7, ఇతర శాఖలకు సంబంధించినవి - 16 ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా కలెక్టర్‌కు విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారు.ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను అర్జీదారులకు తెలియజేస్తూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాయంపేట పిహెచ్‌సీపై డిప్యూటీ డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ.

**శాయంపేట, ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)**

: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. ప్రదీప్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమగ్రంగా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఫీల్డ్ సిబ్బంది, హెడ్‌క్వార్టర్ సిబ్బందితో సమావేశమై సమయపాలనను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిరక్ష ్యం, ఆలస్యాలు అస్సలు సహించబోమని స్పష్టం చేశారు. సమయపాలన పాటించని వారిపై కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వివిధ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పరిశీలిస్తూ, కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. టార్గెట్లు సాధించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో డాక్టర్ సాయి క్రిష్ణ, పీడీఎంఓ డాక్టర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బిషప్,జయరావు.పొలిమేర కు శుభాకాంక్షలు తెలియజేసిన లింగం.ఇంద్రావతి

**కాజీపేట్ ఫిబ్రవరి23(ప్రభాత వార్త)**

భారతదేశ కతోలిక పీఠాధిపతుల సమాఖ్య (సీబీసీఐ) ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ వస్తున్న ఎస్సీ ఎస్టీ కమిషన్ జాతీయ చైర్మన్ గా బిషప్ జయ రావు పొలిమేర ఎన్నిక కావడం హర్షణీయమని మిత్రులు పేర్కొన్నారు. వరంగల్కు పట్టణానికి చెందిన ధర్మసాగర్ ముద్దుబిడ్డ, ప్రస్తుతం ఏలూరు పీఠాధిపతిగా సేవలందిస్తున్న ఆయనను ఈ కీలక బాధ్యతలకు ఎన్నుకోవడం గర్వకారణమని మిత్రులు తెలిపారు. ఈ సందర్భంగా, మిత్రుల ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బిషప్ జయరావు పొలిమేరను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థులు 198081 బ్యాచ్, గత స్మృతులు మళ్ళీ



గుర్తు చేసుకుని, మా సహోధ్యాయులు కొందరు పదవీ విరమణ చేసిన వారిని సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మా మిత్రులు లింగం. ఇంద్రావతి, సుధాకర్, సత్యం, విక్రమ్, నీలకంఠం, మస్తాన్ బాబా, వాసు, చిన్ని ప్రీతం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఆలిండియా రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కాజీపేట్ బ్రాంచ్ ఎలక్షన్స్

**కాజీపేట్ ఫిబ్రవరి23(ప్రభాత వార్త)**

ఆలిండియా రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కాజీపేట్ బ్రాంచ్ సెంట్రల్ కమిటీ వారు అనిల్ కుమార్ ని ఎన్నికల అధికారిగా నియమించారు. వారి టీం తో ఎన్నికలు జరిగాయి. ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రైల్వే హాస్పిటల్ ప్రక్కన పెన్షనర్స్ ఆఫీసులో ప్రశాంతంగా ఏమాత్రం గొడవలు లేకుండా జరిగాయి. ఈ ఎన్నికల్లో మూడు ప్యానెల్స్ పోటీ పడ్డాయి. ముఖ్యంగా రెండు ప్యానెల్స్ ఇంజన్ ప్యానల్ కి ట్రైగర్ కు పోట పోటీగా నువ్వ నేనా అన్నట్లుగా ఉంది. కౌంటింగ్ కేంద్రం వద్ద గుంపు గుంపులుగా జనం రిజల్ట్స్ కోసం ఎదురు చూశారు. ఆదివారం రాత్రి 11:30 గంటలకు ఎన్నికల అధికారి బయటకు వచ్చి డిక్లేర్ చేశారు. పెన్షనర్స్ అందరు ఊహించిన విధంగా ఫలితాలు వచ్చాయి. అధ్యక్షుడుగా. పి. సాంబమూర్తి



జనరల్ సెక్రటరీగా. యం. కృష్ణమూర్తి, ట్రెజరర్ గా. కె. అంజలఉ్యపాధ్యక్షులుగా. యండి. హసన్ ఫాష జి. వెంకటనారాయణ, జాయింట్ సెక్రటరీగా యం. సంజీవయ్య, అసిస్టెంట్ సెక్రటరీలుగా యస్. వీరపాండ్య, జె. మల్లేష్, ఆర్. మల్లిఖార్జున్ ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారందరికీ మిగతా అసోసియేషన్ నాయకులు ఇతర రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు అందరు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.




### గుడుంబా పట్టివే నిందితుడు పై కేసు నమోదు



**ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 23 :**

అక్రమంగా తయారుచేసిన గుడంబాను విక్రయిస్తున్న నిందితుని అరెస్టు చేసిన సంఘటన ఆత్మకూరు మండలంలోని అక్కంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఆత్మకూరు సిఐ సంతోష్ కథనం ప్రకారం ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని అక్కంపేట గ్రామంలో 10 లీటర్ల గుడంబాను స్వాధీనం చేసుకొని నిందితుడు కోరిక మురళి అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు. మురళి నల్లబెల్లి మండలం నందిగామకు చెందిన వ్యక్తిగా గుడుంబా విక్రయించేందుకు అక్కంపేట గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకొని అక్కడనుండి రవాణా చేస్తూ గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు గా తెలియజేశారు. నిందితుడు పైన ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు.

## 2 నెలల పసి పాప హత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి



ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 23 నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో రజాక వర్గానికి చెందిన చిన్నారి ప్రాణాలు కోల్పోవడం ప్రమాదం కాదని, ఇది అగ్రకుల దౌర్జన్యం ,హత్య అని వ్యవస్థాపిత నిరక్ష ్యం మరియు సామాజిక పెండేల బిక్షపతి. మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో అగ్రకుల పెత్తందారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరలో వారి ఆర్థిక అరాచకత్వాన్ని అక్రమ వసూళ్లను ప్రశ్నించినందుకు దళిత కుటుంబానికి చెందినవారని వారి పైన అన్యాయంగా అక్రమంగా మహిళలని చూడకుండా దౌర్జన్యంగా దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టడం జరిగిందని ఈ క్రమంలోనే వారి కూతురు రెండు నెలల పసిపాపను కాలితో తనడం వల్ల చిన్న పాప ఆ సంఘటనలో మృతి చెందడం జరిగిందని ఈ విషయాన్ని అంతా గమనిస్తూ పోలీసులు ఏమి తెలియనట్టుగా విహరిస్తూ అగ్రకుల పెత్తందారులకు వత్తాసు పలుకుతూ నిరక్ష ్యంగా ఉన్నారు తప్ప గొడవను ఆపే ప్రయత్నం చేయలేదని అన్నారు పోలీసులే ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉండడం వల్లే ఒక చిన్నారి ప్రాణం పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు దానికి గల ప్రధాన కారణం దాడికి పాల్పడిన వారు అగ్రకులానికి చెందిన వారే కావడం గమనార్హం బాధితుల పక్షాన నిందితుల పైన కేసు నమోదు చేయకుండా నిరక్ష ్యం గా వ్యవహరించడం ని సిగ్గుగా వ్యవహరించడం పోలీస్ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా ఉందని అన్నారు కనీస భద్రతా చర్యలు తీసుకోకుండా అధికారుల కనుసన్నల్లోనే అగ్రకులానికి చెందిన నేరస్థులకు వత్తాసు పలకడం నిరక్ష ్యంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గం. అగ్రకులానికి చెందిన నేరస్థులందరినీ వెంటనే అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలనిఈ ఘటనపై న్యాయ విచారణ (ర్శ్బ్ స్బ్బ్వు) ప్రకటించాలి. దళితుల ప్రాణాలు చవకగా మారిన ఈ వ్యవస్థపై మౌనంగా ఉండకుండా ప్రజాస్వామిక వాదులు, మేధావులు స్పందించాలని, న్యాయం జరిగే వరకు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే, జుళిళీవిళీ, మరియు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో బాధితుల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము.

## రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ డైరీ ని ఆవిష్కరించిన ప్రముఖ డెంటిస్ట్ కవితా రెడ్డి

**ఫిబ్రవరి 23, ప్రభాతవార్త,**



హన్మకొండ టౌన్ :సోమవారం హన్మకొండలో ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ కె. కవితా రెడ్డి రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. శ్యాంసుందర్రావు మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటు డెంటిస్ట్ గా వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా సేవలందిస్తున్న కవిత రెడ్డి తో డైరీ ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. డాక్టర్ కవిత రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో డెంటిస్ట్ గా వైద్య సేవలు అందిస్తానని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జి. యాకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ ఎస్. డి. మన్సూర్ అలీ, నమిండ్ల జోసెఫ్, ఎన్. సంజీవరావు, కార్యవర్గ సభ్యులు బి. రవీందర్, పి. శ్యాంసుందర్ లతోపాటు కవిత రెడ్డి భర్త ప్రముఖ కాంట్రాక్టర్ జయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**సుబేదారి ఎస్సై ఫణి**

**ప్రభాతవార్త సుబేదారి**



:సోమవారం రోజు రోజు జాగృతి పోలీస్ కళా బృందం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గారి ఆదేశాల మేరకు మధ్యాహ్నం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని సెయింట్ పీటర్ ఫార్మసీ కాలేజ్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్.ఐ. ఫణి గారు మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల బారిన పడకూడదని సూచించారు. గంజాయి విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లయితే 8712584473 మొబైల్ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. అలాగే చదువు యొక్క ప్రాముఖ్యత, ర్యాగింగ్ నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, డయల్ 100 సేవలు, షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్స్ మరియు సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగించాలని తెలియజేశారు. జాగృతి పోలీస్ కళా బృందం సభ్యులు పాడిన సామాజిక చైతన్య గీతాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. కార్యక్రమం అనంతరం విద్యార్థులు మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రాజశ్రీ గారు, అధ్యాపక బృందం, బ్లూ కోట్ సిబ్బంది మరియు కళాబృందం సభ్యులు, 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా మలేరియా అధికారి కె రజిని**

వరంగల్ సిటి ఫిబ్రవరి23 ప్రభాతవార్త



వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని దేశాయి నేటి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల నజీకేత్ పురం లో నమోదైన డెంగ్యూ బాధితుడి ఇంటిని వరంగల్ జిల్లా మలేరియా అధికారి కె రజిని, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. డెంగ్యూ వ్యాధి కల్గిన బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఇంటి పరిసరాలను పరిశీలించారు. డెంగ్యూ వ్యాధి పట్ల పలు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. జిల్లా మలేరియా అధికారి కే రజిని మాట్లాడుతూ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు పర్యావేక్షన కోనసాగిస్తున్నమన్నారు. ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిలువ ఉండకుండా చూడాలని, దోమలు పుట్టకుండా, మనుషులను కుట్టకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందిచే చేపడుతున్న ఆంటీ లార్వెల్ ఆపరేషన్ పరిశీలించి తగు సూచనలు చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటి జ్వర సర్వే నిర్వహించి, జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కూడా తమ సామాజిక బాధ్యతలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా స్వీయ రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు సదానందం, విజయేంద్ర కుమార్, మున్సిపల్ హెల్త్ సూపర్వైజర్ మధుకర్, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

# దారికి అడ్డుగా ఆలయం ప్రహరి గోడ

**మా జీవనోపాధిని**

**దూరం చేయకండి**

**గోడ పేరు తో కొందరు**

**రాజకీయం చేస్తున్నారు**

**హైకోర్టు ను ఆశ్రయించిన**

**భాదితులు**

**న్యాయ ప్రకారం గోడ**

**తొలగించాలని వేడుకోలు**

వరంగల్ సిటి ఫిబ్రవరి23 ప్రభాతవార్త



వరంగల్ నగరం లోని కొత్త వాడ మహంకాళి ఆలయం చుట్టు ఇటీవల నిర్మించిన నూతన ప్రహరీ గోడ మా ఇంటి ముందు అడ్డుగా ఉందని బాధితులు హైకోర్టు ను ఆశ్రయించారు. దేవాలయం ప్రహరి గోడ నిర్మాణం చేయడం వలన ఇంటికి దారి లేకుండా పోయిందని, వారి జీవనోపాధి పై తలెత్తిన సమస్యలను, జరుగుతున్న నష్టాలను హైకోర్టు ముందుంచ్చారు. దానితో ప్రహరి గోడ సమస్యలు విన్న తరువాత వారి దారికి అడ్డుగా ఉన్న ప్రహరి గోడ ను తొలగించాలని మునిసిపల్ అధికారులను హైకోర్టు ఆదేశించడం జరిగిందని విలేకరుల సమావేశంలో తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా గుడిలోని కాకుండా గుడి చుట్టూ ఇటీవల నిర్మించిన ప్రహరీ గోడను మాత్రమే తీసివేయాలని ఇంటి యజమానులు కోదాడ శ్రీనివాస్ దంపతులు కోరుతున్నారు. మా తాతల కాలం నాటి ఆస్తులకు సంబంధించిన ఇంటి ముందు ఈ ఆలయం గోడ నిర్మాణం చేపట్టడం తో మాకు జీవనోపాధి లేకుండా పోయిందని భాదితులు మొరపెట్టుకున్నారు. అంతేకాని ఇందులో ఏలాంటి ఉద్దేశం లేదని వాపోయారు. కొందరుకావాలనే పనికట్టుకుని ప్రచారం చేస్తున్నారని, గుడి ప్రహరీ గోడ పై స్టే తీసుకువస్తే గుడిని కూల్చివేస్తున్నారని రాజకీయం చేసి అసత్య ప్రచారం చేశారని ఆరోపణ చేశారు. మాకు దేవాలయం పైన ఏలాంటి చెడు ఉద్దేశం లేదని మేము కూడా ఒక హిందువులము అనే విషయాన్ని గుర్తు చేశారు. మా కుటుంబాలు మాకు ఊహ తెలిసిన నాటి నుండి ఈ దేవున్నే ప్రార్థిస్తున్నాము. అలాంటి ఈ దేవాలయం పైన మంచి సదుద్దేశంతో ఉన్న మమ్మల్ని, మా కుటుంబాన్ని కావాలనే ఇటీవల ప్రహరీ గోడ విషయం లో ఇబ్బందులకు గురి చేశారని బాధితులు తెలిపారు. మహంకాళీ దేవాలయం లో పూజలు నిర్వహించే అయ్యగారు సైతం మాపై వ్యక్తిగతంగా ఏదో మనసులో పెట్టుకొని కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపణ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మా ఇంటికి దారి లేకుండా ఉన్నటువంటి ప్రహరి గోడను మాత్రమే అధికారులు స్పందించి తక్షణం తొలగించాలని భాదిత కుటుంబం వేడుకున్నారు.

## వార్డు సభ్యులు గ్రామ వికాసానికి పునాదులు

**వర్ధన్నపేట ఎంపీడిఓ వెంకటరమణ**

వర్ధన్నపేట/ఫిబ్రవరి 23 ప్రభాత వార్త



ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 5 రోజులు నిర్వహించే ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు వార్డు సభ్యులకు వారి విధులు, బాధ్యతలు మరియు ప్రజలకు అందించాల్సిన సేవలపై దిశానిర్దేశం చేశారు. వార్డు సభ్యులు కేవలం పేరుకే పరిమితం కాకుండా, తమ వార్డు పరిధిలోని డ్రైనేజీ, వీధి దీపాలు, మరియు తాగునీటి సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని అధికారులు సూచించారు. ప్రతి వార్డు సభ్యుడు గ్రామసభల్లో చురుగ్గా పాల్గొని, తమ వార్డు అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపుపై గళమెత్తాలని కోరారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటం వార్డు సభ్యుల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. స్వచ్ఛ భారత్లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి వార్డు సభ్యులు ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పాల్గొన్న ఎంపీడీవో వెంకట రమణ మాట్లాడుతూ, వార్డు సభ్యులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేయాలి. గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీలో మీ పాత్ర అత్యంత కీలకం అని, రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఎం.పీ.ఓ భావన టిఓటిలుగా కార్యదర్శులు రామారావు, శ్రీనివాస్, పద్మనాభ స్వామి, నరసయ్య, విజేందర్ నూతనంగా ఎన్నికైన 9 గ్రామంల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.ఎ, బి.కాం, బి.ఎస్‌సి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొత్తం 1,550మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు. అందులో 1,445మంది పరీక్షలకు హాజరయ్యారని చెప్పారు. వీరిలో 482మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలియజేశారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 33.35శాతంగా నమోదైనట్లు స్పష్టం చేశారు. ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు పునర్మూల్యాంకనం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. మార్చి 9వ తేదీ వరకు 275ఫీజు చెల్లించి సంబంధిత విభాగంలో దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ పరీక్షలు విభాగం అధికారి సుధీర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.






## సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు

వర్ధన్నపేట/ఫిబ్రవరి 23 ప్రభాత వార్త



ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వర్ధన్నపేట పోలీసులు శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని ప్రయాణికులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కల్పించారు. అపరిచితులకు వీగిశిలు చెప్పవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని ఎస్.ఐ మెరుగు రాజు సూచించారు. జాతీయ రహదారిపై వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరియు అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ.ఎస్.ఐ రమాదేవి, కానిస్టేబుల్స్ రాజేష్, సానియా తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ ఆలయంలో చండీ హోమం

**కనుల పండుగలా మార్కండేయ ద్వితీయ వార్షికోత్సవం**

**అద్వితీయంగా శివపార్వతుల శాంతి కళ్యాణం**

**మహా అన్నదానం**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్థానిక ప్రజలు**

వరంగల్ బ్యూరో ఫిబ్రవరి 23 ప్రభాతవార్త



శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం ద్వితీయ వార్షిక మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. సోమవారం ఉదయం 34 వ డివిజన్ శివనగర్ శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకొని గణపతి పూజ పుణ్యాహవచనం రక్షాబంధనం రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి భక్తులు దేవాలయాన్ని సందర్శించుకుని శివ భక్త మార్కండేయకు విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. దేవాలయంలోని శ్రీ శివ పార్వత సమేత భక్త మార్కండేయ గణపతి సుబ్రహ్మణ్యస్వామి అభయాంజనేయ నవగ్రహ సహిత దేవాలయంలోని దేవత మూర్తులకు విశేష పూజలు అభిషేకాలు అనంతరం చండీ హోమం నిర్వహించారు. భారీగా భక్తులు చండీ హోమంలో పాల్గొని అమ్మవారి కటాక్ష వీక్షణాలకు పాత్రులయ్యారు. మార్కండేయ దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మూడో రోజు దేవత హవనము పూర్ణాహుతి శివపార్వతుల శాంతి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ భవన నిర్మాణ సమితి కన్వీనర్ వడ్నాల సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం, భవన నిర్మాణ సమితి కార్యవర్గ సభ్యులు, పాశికంటి రవికుమార్, ఊరుగొండ సారంగపాణి, పాశికంటి రాజేశ్వరరావు, రాపెల్లి చంద్రమోళి, తౌటం మధు, శామంతుల బిక్షపతి, పూజారులు, కార్యవర్గ సభ్యులు, కార్యాలయం సిబ్బంది కస్తూరి శ్రీనివాస్, భాస్కర్, శ్యామ్, డివిజన్ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# ఈ రహదారులు నరకానికి నకళ్లు

**-20 కిలోమీటర్లు 220 గుంతలు**
**-పట్టించుకునే నాధుడు కరువు**
**-ఆవేదన వ్యక్తం చేస్తున్న సమీప గ్రామాల ప్రజలు**

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం చేపట్టి అభివృద్ధి పరుణాళికలు సిద్ధం చేసిన ప్రభుత్వాలకు కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారుల నిర్లక్ష్యంతో గుంతల మయంగా మారిన రహదారికి మోక్షం కరువైందని దీంతో ఈ రహదారులు నరకానికి నకలుగా మారాయని మండల ప్రజలు వాపోతున్న సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం లో చోటుచేసుకుంది. నర్సంపేట పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురు నుండి మాదన్నపేట గ్రామం మీదుగా నల్లబెల్లి మండల కేంద్రం నుండి మండలంలోని నందిగామ గ్రామం వరకు కేవలం 20 కిలోమీటర్ల రహదారి ఉన్నప్పటికీ 220 గుంతలు ఏర్పడి నడవడానికి సైతం ఇబ్బందికరంగా మారిందని సమీప గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ రహదారి గుండా వాహనాలు వెళ్లాలంటే సుమారు రెండు గంటల సమయం పడుతుందని వాహనదారులు పేర్కొంటున్నారు. గుంతల మయంగా మారిన ఈ



రహదారిపై అనారోగ్య బాధితులు అంబులెన్స్ లో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యపై అటు పాలకులు ఇటు అధికారులు దృష్టి సారించకపోవడంపై ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. రాత్రివేళ ఈ రహదారి గుండా ద్విచక్ర వాహనంతో పాటు భారీ వాహనాలు వెళ్లాలంటే వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. దాదాపు కొన్ని సంవత్సరాలుగా ఈ సమస్య ఉన్నప్పటికీ ఈ రహదారి సమస్యపై పాలకులు ఇటు అధికారులు దృష్టి పెట్టకపోవడం బాధాకరమని పలువురు పేర్కొంటున్నారు. ఈ గ్రామాలకు సంబంధించిన ప్రధాన రహదారి భారీ గుంతల మయం అయిన సంగతి విధితమైన కొంతమంది దాతలు తమ సొంత ఖర్చులతో శ్రమదానం చేసి కాస్తంత ఊరట కలిగించిన సంఘటనలు కోకొలలుగా ఉన్నాయి. నర్సంపేట పట్టణం నుండి



నాగుర్లపల్లి, మాదన్నపేట, దాసరిపల్లి కమ్మపల్లి క్రాస్, బానోజీపేట, కందుల చంద్రయ్యపల్లి, రాంనగర్, నల్లబెల్లి మండలంలోని కొండాయిల్ పల్లి, నల్లబెల్లి,లెంకాలపల్లి, దుగ్గొండి మండలం ముద్దనూరు గ్రామ క్రాస్, నల్లబెల్లి మండలం నందిగామ గ్రామం వరకు, ఈ రహదారె ప్రధాన రహదారి ఈ గ్రామాలలో కొన్నిచోట్ల లో లెవెల్ కాజు వేలు అంతంతమాత్రంగా ఉండడంతో వర్షాకాలంలో సైతం ఈ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు పలుమార్లు జరిగాయి. అయినప్పటికీ అటు పాలకులకు ఇటు అధికారులకు ఈ సమస్య పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు పాలకులు ఈ ప్రధాన రహదారి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరితగతిన గుంతల మయంగా, నరకానికి నకలుగా మారిన ఈ రహదారిని పటిష్టంగా నిర్మించి సంబంధిత గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ప్రకటన హర్షనీయం

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులను ఆదుకొనుటకు ప్రభుత్వ ప్రకటన జారీ చేయడం హర్షణీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రం ఏర్పడే వరకు కంకణ బద్ధులై పని చేసిన తెలంగాణ ఉద్యమకారులకు గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకొనుటకు త్వరలో ప్రకటన జారీ చేస్తారని క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించడం హర్షనీయమని ఆయన పేర్కొన్నారు. ఆనాటి తొలిదశ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో సుమారు 300 మంది పైచిలుకు ఉద్యమకారులు అమరులైతే మలిదశ తెలంగాణ ఉద్యమంలో దాదాపు 1200 మంది అమరులైనారని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్న తెలంగాణ 10 జిల్లాల్లోని మన దేశ ఉద్యమకారులు మండల స్థాయిలో డివిజన్ స్థాయిలో జిల్లా స్థాయిలో గ్రామస్థాయిలో అలుపెరుగని ఉద్యమం చేసి బలీయమైన స్వరాష్ట్ర కాంక్ష కొరకు వంటావార్పు కార్యక్రమాలు కుల సంఘాలను ఐక్యం చేసి రిలే నిరాహార దీక్షలు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం, నాటి మంత్రులను ఎమ్మెల్యేలను గ్రామాలకు రాకుండా చూడడం అన్ని శాఖల ఉద్యోగులను ఉద్యమంలో భాగస్వాములను చేయడంతో అనేకమైన ఎత్తుగడలతో ఉద్యమాన్ని కాపాడుకుంటూ పోలీసు నిర్బంధాలను కేసులను సైతం తట్టుకుంటూ కోర్టుల చుట్టూ తిరుగుతూ లాఠీలకు తూటాలకు ఎదురు వెళ్లిన ఘనత కేవలం తెలంగాణ ఉద్యమకారులకే దక్కుతుందన్నారు. ఉద్యమ సమయంలో ప్రింట్ తో పాటు ఎలక్ట్రానిక్ మీడియా ఉద్యోగుల కృషి ఎనలేనిదని కవులు కళాకారుల కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలి ముఖ్యమంత్రివర్యులు అయినటువంటి కెసిఆర్ 1200 మంది ఉద్యమకారులు బలిదానాలు





చేసుకుంటే కేవలం 500 మంది కుటుంబాలకు చెందిన వారికి పది లక్షల రూపాయల సహాయంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని మిగిలిన 700 మంది పైచిలుకు ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఆదుకునేందుకు ప్రభుత్వ ప్రకటన జారీ చేస్తామనడం హర్షనీయమని ఆయన అభినందించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు తంగేళ్ల భాస్కర్, కోశాధికారి ఓదెల రవి, మండల కార్యదర్శి కొత్తగట్టు ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ రవి, సామల దేవేందర్,బత్తిని మల్లయ్య, పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియులో హమాలీ కార్మికుల చేరిక

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియులో హమాలి కార్మికులు సోమవారం చేరినట్లు ఆ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బరిగెల కుమార్ గొర్రె ప్రదీప్ కుమారులు పేర్కొన్నారు. మండలంలోని గుండ్లపాడు వద్ద ఉన్న తెలంగాణ గిడ్డంగుల సంస్థలో అమాలి కార్మికులుగా పనిచేస్తున్న 38 మంది కార్మికులు అఖిలభారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు కార్మిక కర్షకుల కోసం అనునిత్యం ఉద్యమించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే ఉద్యమదశకు వెళుతుందని గమనించిన వివిధ సంఘాల హమాలీ కార్మికులు ఈ సంఘంలో చేరారని వారు గుర్తు చేశారు. సంఘంలో చేరిన వారికి హమాలి రంగం వరంగల్ జిల్లా నాయకులు మారపాక సుమన్ కందువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా





ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లా కంటి రాజేందర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణకు చట్టాలుగా ఉన్నటువంటి 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా మార్చి పని భారాన్ని పెంచడమే కాకుండా యూనియన్ లను పెట్టుకునే హక్కును కేంద్ర ప్రభుత్వం రద్దు రద్దు చేయడం హక్కులను హరించడమే అని ఆయన దుయ్యబట్టారు. కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తూ బహుళ జాతి కంపెనీలలో కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తున్నారని పోరాడి సాధించుకున్నటువంటి కార్మికుల హక్కుల ను కాలరాయడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు ప్రసంగిత రంగంలో పనిచేస్తున్నటువంటి హమాలీ కార్మికులకు ఒక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి పనిచేస్తున్నట్లు వంటి ప్రాంతాలలో ప్రమాదాలు జరిగిన సందర్భంలో వారికి బీమా ఇవ్వాల్సిన ఒక అవసరం ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటువైపుగా ఆలోచించకుండా కార్మిక రంగాన్ని నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. దేశంలో దాదాపు 50 కోట్ల మంది అసంఘటిత రంగాలలో పనిచేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గోదాం పెద్దమనిషి మాట్లపైడి అనంతగిరి మహేందర్, రాజు, ఫుల్ సింగ్, రమేష్, ఆవుల రమేష్, పెద్దల సాంబయ్య, పెద్దల రమేష్, జాటో పోచమ్మ, శ్రీలత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అధిక సాంద్రత పంట సాగు ఎంతో మేలు





చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అధిక సాంద్రత పద్దతిలో పత్తి పంట సాగు చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని శిశు విజ్ఞాన కేంద్రం సేద్య శాస్త్రవేత్త డా. సీహెచ్.సౌమ్య అన్నారు. పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య, ఉచిత విద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ ఆహార పథకంలో భాగంగా మండలంలోని అమీనాబాద్ గ్రామంలో రైతులకు పత్తి పంట సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు. అధిక సాంద్రత వల్ల యాంత్రీకరణ సాధ్యం అవుతుందన్నారు. దీంతో గులాబీ రంగు పురుగు ఉధృతి నుండి పంటలను కాపాడవచ్చన్నారు. రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం వల్ల ఎంతో మేలు ఉంటుందన్నారు. అలాగే గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ దామోదర్‌రెడ్డి, ఏఓ గోపాల్‌రెడ్డి, కేవీకే యంగ్ ప్రొఫెషనల్ హర్షారెడ్డి, సాయిచంద్, రైతులు రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి బిఆర్ఎస్ నూతన కమిటీ ఏర్పాటు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటిని ఏర్పాటు చేశారు. ఈ మేరకు మండల కమిటి అధ్యక్షులు బాల్నె వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపి జక్క అశోక్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. కమిటి అధ్యక్షులుగా బొమ్మెర సతీష్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా భూక్య విజయ్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రనాగుల స్వామి, కార్యదర్శిగా ఇదిగాని అశోక్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా దారావత్ భరత్, గౌరవ అధ్యక్షులుగా బట్టమేకల చేరాలు, యూత్ అధ్యక్షులుగా బానోతు నరేష్, ఉపాధ్యక్షులుగా బట్టమేకల అనిల్, రైతు సంఘం అధ్యక్షులుగా భూక్య శ్రీనులు ఎన్నికయ్యారు. కాగా కమిటీ సభ్యులుగా బానోత ఈర్య, బాదావత్ రవి, దారావత్ దేవేందర్, భూక్య రెడ్యా, బొమ్మెర రాములు తదితరులు ఉన్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రజక మహిళపై దాడి అమానుషం



చెన్నారావుపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

నాగర్‌కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో రజక ఆడబిడ్డలపై దాడి చేయడం అమానుషమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘం నరేష్ ఖండించారు. గ్రామంలో అగ్ర కులస్తులు చిన్నారి పసిపాపను చిదిమేసి మహిళను చిత్ర హింసలు చేశారన్నారు. ఇలాంటి ఘటన నేటి ఆధునిక యుగంలో జరగడం దురదృష్టకరమన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు మండ నరేష్, ప్రధాన కార్యదర్శి నూనె తిలక్, ఉపాధ్యక్షులు అలువాల కళ్యాణి, చందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వారసత్వాన్ని తక్కువ చేసే కుట్ర..?

**యువైఎఫ్ ఐ మండల అధ్యక్షుడు టోనీ**

**కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం రాజకీయంగా మరియు సామాజికంగా పెద్ద దుమారాన్ని రేపుతోంది. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా బాపు ఘాట్ వద్ద 5,000 కోట్ల రూపాయలతో దేశంలోనే అత్యంత ఎత్తైన మహాత్మా గాంధీ విగ్రహాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అయితే, ఈ నిర్ణయం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం కీర్తిని తగ్గించేలా ఉందని యు వై ఎఫ్ ఐ మండల అధ్యక్షులు టోనీ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. హుస్సేన్ సాగర్ తీరాన ఉన్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని విస్మరిస్తూ, దానికంటే భారీ వ్యయంతో మరో విగ్రహాన్ని నిర్మించడం రాజ్యాంగ నిర్మాతను అవమానించడమేనని దళిత సంఘాలు మరియు ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.



అంబేద్కర్ లేకపోతే తెలంగాణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందేదే కాదని, అటువంటి మహనీయుడిని తక్కువ చేసి చూపే ప్రయత్నం తగదని హెచ్చరిస్తున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన "ఆరు గ్యారంటీలు" మరియు వందలాది హామీలు అమలు కావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గత రెండేళ్లుగా రైతులకు రావాల్సిన రైతుబంధు (రైతు భరోసా) నిధులు అందడం లేదని, మహిళలకు ఇస్తామన్న ..2500 మహాలక్ష్మి ్మ పథకం, తులం బంగారం వంటివి అటకెక్కాయని విమర్శిస్తున్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలు సక్రమంగా లేవని, యువ వికాసం కింద ఇవ్వాల్సిన 5 లక్షల విద్య భరోసా కార్డులు ఊసే లేదని, ఇన్ని సమస్యలు ఉండగా కేవలం విగ్రహం కోసం 5,000 కోట్లు వెచ్చించడం ప్రజల సొమ్మును వృధా చేయడమేనని ఆరోపిస్తున్నారు. మూసీ ప్రాజెక్టు పేరుతో గాంధీ విగ్రహం కోసం సుమారు 500 కుటుంబాలను వారి ఇళ్ల నుండి తొలగించే నోటిఫికేషన్లు ఇవ్వడంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పలిమెల మండల వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

**పలిమెల, ఫిబ్రవరి 23, ప్రభాత వార్త**

పలిమెల మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయిపవన్ ప్రకటించారు. ఈ శిక్షణ ద్వారా స్థానిక సంస్థల ప్రతినిధులకు తమ బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించడమే లక్ష ్యమని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి 28, వరకు.సమయం: ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మహాదేవపూర్‌లోని రైతు వేదికలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని 8 గ్రామ పంచాయతీలకు చెందిన 62 మంది నూతన వార్డు సభ్యులు పాల్గొనాలన్నారు.ఈ ఐదు రోజుల శిక్షణలో భాగంగా అధికారులు వార్డు సభ్యులకు వివరణాత్మక అవగాహన కల్పించనున్నారు. గ్రామ పంచాయతీల నిర్వహణ మరియు పరిపాలన విధానాలు,నిధుల వినియోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నిధులు మరియు వాటిని సద్వినియోగం చేసే పద్ధతులు, గ్రామాల్లో చేపట్టే సివిల్ పనుల పర్యవేక్షణ మరియు నాణ్యత ప్రమాణాలు, గ్రామ సభల నిర్వహణ ప్రాముఖ్యత మరియు ప్రజల భాగస్వామ్యం,సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేసే విధానం వంటి వాటిపై శిక్షణలో అవగాహన కల్పించనున్నారు. వార్డు సభ్యులు తమ తమ వార్డుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, అందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీడీఓ సాయిపవన్ తెలిపారు. ఎన్నికైన ప్రతినిధులు క్రమం తప్పకుండా హాజరై, పరిపాలనపై పట్టు సాధించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు.

## గడ్డి మందు సేవించిన గారెపల్లి యువకుడు మృతి

**కాటారం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

ప్రేమికురాలి ఖచస్తే చావుఖి చెప్పడంతో మనసుకు విరక్తి చెందిన గారెపల్లి గ్రామానికి చెందిన అడువాల చరణ్ (21) గడ్డి మందు సేవించి చికిత్సలో మృతి చెందాడు. గారెపల్లి గ్రామానికి చెందిన అడువాల చరణ్ (21) అనే యువకుడు గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ నెల 21వ తేదీన గారెపల్లి గ్రామ శివారులో చరణ్ గడ్డి మందు సేవించి అనంతరం ఇంటికి చేరుకొని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే స్థానికంగా ప్రథమ చికిత్స చేయించిన అనంతరం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున చరణ్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రేమికురాలి మాటలు మనసును కలచివేశాయని,చికిత్స పొందుతున్న సమయంలో చరణ్ తెలిపిన వివరాల మేరకు.. కాటారం మండలానికి చెందిన యువతితో గత రెండేళ్లుగా పరిచయం ఉండి ఇద్దరూ ప్రేమించుకున్నట్లు తెలిపాడు. ఈ నెల 20న గారెపల్లిలో చరణ్‌ను కలిసిన సదరు యువతి కొద్దిరోజుల్లో లండన్‌కు వెళ్తున్నానని, తనను మర్చిపోవాలని, ఇకపై కాల్స్, మెసేజెస్ చేయవద్దని చెప్పిందని వెల్లడించాడు. తాను లేకపోతే జీవించలేనని చెప్పగా,"చస్తే చావు" అంటూ అక్కడి నుంచి వెళ్లిపోయిందని పేర్కొన్నాడు. దీంతో మనోవేదనకు గురైన చరణ్ జీవితంపై విరక్తి చెంది గడ్డి మందు సేవించాడు. ఘటనపై తండ్రి సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

## దోమల నివారణ కోసం చిట్యాల లో ఫాగింగ్

**చిట్యాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ తౌటం లక్షి ్మ ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం సోమవారం రాత్రి ఫాగింగ్ నిర్వహించారు. ఎండాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం ఫాగింగ్ ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ లక్షీ ్మ తెలిపారు. గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తౌటం లక్షి ్మకి కృతజ్ఞతలు తెలిపారు.

## టీజీ ఎడ్‌సెట్ -2026 షెడ్యూల్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2026 విద్యా సంవత్సరానికి బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించబడనున్న టీజీ ఎడ్‌సెట్-2026 పూర్తి షెడ్యూల్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విడుదల చేశారు. టీజీ ఎడ్‌సెట్-2026 ఛైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి సోమవారం విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ సెమినార్ హాల్‌లో నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశంలో షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. సోమవారంనుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. మే 2వ తేదీ నుండి దరఖాస్తుల్లో మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని, మే 4వ తేదీన పరీక్షా కేంద్రాల కేటాయింపు జరుగుతుందని, హాల్ టికెట్లు మే 9వ తేదీ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష మే 12వ తేదీన ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు రెండు సెషన్‌లలో నిర్వహించబడుతుందన్నారు. మే 15వ తేదీన ప్రాథమిక కీ విడుదల చేయబడుతుందని, మే 17వ తేదీవరకు అభ్యంతరాలను స్వీకరిస్తారని,. తుది ఫలితాలు మే 30వ తేదీన ప్రకటించబడతాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య ఎన్.రామనాథ కిషన్, ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ పాల్గొన్నారు. టీజీ ఎడ్‌సెట్-2026 అధికారిక వెబ్‌సైట్‌ను కూడా ఆవిష్కరించారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్-2026 నిర్వహణకు 16 నగరాలలో పరిక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి తెలిపారు.



జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఫోటో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రేగొండ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :**



ఇటీవల అనారోగ్యంతో ఫోటోగ్రాఫర్ మైస బాదుషా తండ్రి మైస వీరస్వామి మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులకు ఫోటో గ్రాఫర్స్ మండల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం పరామర్శించారు. యూనియన్ మండల అధ్యక్షులు జంబుల రఘుపతి మృతుని కుటుంబానికి 6 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. తోటి ఫోటోగ్రాఫర్ కుటుంబాన్ని ఆదుకోవడం బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. మండల ఫోటోగ్రాఫర్స్ జిల్లా కోశాధికారి వెల్దండి రాకేష్, మండల కోశాధికారి బండి కమలాకర్, నాయకులు మోటం రాజశేఖర్, సామల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:**



భూపాలపల్లి మున్సిపాలిటీ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు ను కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ వేశాల అనిల్ కుమార్ మున్సిపల్ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## తాడిచర్ల విద్యార్థికి డాక్టరేట్

**హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, గ్రామస్తులు**

**మల్హర్ రావు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కామ రమ్య అనే



విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగంలో ప్రతిష్టాత్మక డాక్టరేట్ పొందారు. లాంథనం స్ట్రోంటియం మ్యాగ్నెట్స్ పై అధ్యయనం అనే అంశంపై పరిశోధన చేసి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై. కళ్యాణ లక్షి ్మ ఆధ్వర్యంలో థెసిస్ సమర్పించారు. గ్రామీణ నేపథ్యం కలిగిన కామ రమ్య ఈ సాధన పట్ల తల్లిదండ్రులు కామ సత్యవతి, బాపు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మానుకోట మున్సిపాలిటి అభివృద్ధి దిశగా పాలకవర్గం పనిచేయాలి

**-నూతన పాలక వర్గానికి ఘన సన్మానం**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి అభివృద్ధి లక్ష్యంగా పాలక వర్గం పనిచేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా పిఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మున్సిపల్ చైర్మన్ గుగులోతు జ్యోతిరమేష్, వైస్ చైర్మన్ సూర్నపు సోమయ్యలతో పాటు వార్డు కౌన్సిలర్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మానుకోట మున్సిపాలిటి అభివృద్ధికి రూ.70కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అనంతరం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు మున్సిపాలిటి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్రంలో మహబూబాబాద్ మున్సిపాలిటిని ప్రత్యేకస్థానంలో నిలిపే విధంగా కౌన్సిలర్‌లు బాధ్యతా యుతంగా పనిచేయాలని, ప్రజా సమస్యలు తమ సమస్యలుగా భావించి వార్డులలో పర్యటిస్తూ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో 36వార్డుల కౌన్సిలర్‌లు, మున్సిపల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారం కేటీఆర్ సేన ఇంచార్జ్‌గా దావా శ్రీకాంత్

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



బయ్యారం మండల కేటీఆర్ సేన మండల ఇంచార్జ్‌గా దావా శ్రీకాంత్‌ను నియమించినట్లు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు తరుణ్‌నాయక్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా దావా శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు మండల ఇంచార్జ్‌గా అవకాశం కల్పించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, జిల్లా అధ్యక్షుడు తరుణ్‌నాయక్‌కు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్, మండల యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బయ్యారం మండలవ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజెపి పార్టీలు తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలకు తెలియజేస్తామన్నారు. తెలంగాణ రైతాంగానికి పూర్తిస్థాయిలో రుణమాఫీ అయ్యేవరకు రైతు భరోసా అందరి రైతులకు అందే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

## మంగి రమేష్ మరణం పార్టీకి తీరని లోటు

గార్ల,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



అమరజీవి మంగి రమేష్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం రమేష్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని మద్దివంచ గ్రామంలో స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా స్మారక స్థూపానికి తోకల పుల్లయ్య, చిటకుల రాములు పూలమాల వేసి నివాళులు అర్పించగా పొన్నం వెంకటేశ్వర్లు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగి రమేష్ ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు నిర్వహించాడని ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. జంపాల వెంకన్న, రాగం రమేష్, జనార్ధన్, భీమ్లా, సత్యనారాయణ, రాము, సదా, వెంకటేష్, రాంబాబు, వినోద్, అనిల్, శ్రీను, మంగి సాయి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌నాయక్ సేవలు మరువలేనివి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కొత్తూరు(సి) గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పది సంవత్సరాలు పనిచేసి రిటైర్‌మెంట్ అయిన గుగులోతు కిషన్‌నాయక్ విద్యార్థులకు చేసిన సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ బాదావత్ చిన్ని అన్నారు. సోమవారం కిషన్‌నాయక్ ఇంటికి వెళ్లి అతన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. కొత్తూరు గ్రామంలోని అనేక మందికి అనేక విధాలుగా సేవా కార్యక్రమాలు చేశారని అనేకమంది విద్యార్థులు గురుకుల, ఏకలవ్య పాఠశాలలో చేరేందుకు కృషిచేశారని వారి సేవలు కొత్తూరు గ్రామ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మలిశెట్టి వేణు, వార్డు సభ్యులు చిట్టూరి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్‌లకు కనీస వేతనాలు అమలు చేయాలి

గార్ల,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



చాలి చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశా వర్కర్‌లను వెళ్లనీయకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధించడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక నెహ్రూసెంటర్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యంలో కీలకభూమిక పోషిస్తున్న ఆశా కార్యకర్తలకు తగిన పారితోషికం, భద్రత, గౌరవం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్‌లకు కనీస వేతనం రూ.18వేలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు హామీని అమలు చేయలేదన్నారు. ఇచ్చిన హామీని అమలుచేయకపోగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణిచివేతన ధోరణి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పి.రామాదేవి, ఉమాదేవి, జ్యోతి, శాంత, నమ్మి, రేణుక, ఆశా కుమారి, సుజాత, పుష్ప, నిరోషా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో మున్సిపల్ వైస్ చైర్మన్‌గా సిపిఐయం పార్టీకి చెందిన సూర్నపు సోమయ్య ఎన్నిక కాగా సోమవారం స్థానిక గుండ్లకుంట కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు చీపిరి యాకయ్య మాట్లాడుతూ అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తున్న నాయకులు సూర్నపు సోమయ్య అని కొనియాడారు. ఎన్నో కుటుంబాలకు ఆప్తులుగా ఉంటూ ఇంటికి పెద్దకొడుకులా వేలాదిమంది హృదయాల్లో చోటు సంపాదించుకున్న మహనీయుడన్నారు. భవిష్యత్తులో అలాంటి వ్యక్తిని ఆదరించి నలుగురికి ఆదర్శంగా నిలుపాలని కోరారు. పూల సురేష్, కందుకూరి రాంబాబు, మీసాల స్వరూప, సిపిఎం సీనియర్ సభ్యులు కందుకూరి జాను, బిక్షపతి, వెంకన్న, సుజాత, శైలజ, రాజా, సువర్ణ, సరిత, స్వప్న, రమేష్, మహిమూర్, సుధీర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



## సిపిఎస్ ఉద్యోగుల డిఏ విడుదల చేయాలి

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని గంధంపల్లి ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో సిపిఎస్ ఉద్యోగుల డిఏ ఏరియర్స్ ఒకేసారి విడుదల చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్ఈయు బయ్యారం మండల అధ్యక్షుడు బానోత్ రవీందర్, ప్రధాన కార్యదర్శి గలిగ దస్తగిరిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రావాల్సిన 121డిఏ ఏరియర్స్‌ను విడుదల చేయాలని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 30నెలలు కావొస్తున్నా పిఆర్సీపై ఎటువంటి స్పష్టత లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని లేనియెడల దశలవారిగా ధర్నాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్, వీరన్న, బద్రి, రవీందర్, మోహన్, సరస్వతి, చిరంజీవి, బాలాజీ, రాజా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటనష్టంపై అధికారుల పరిశీలన

బయ్యారం,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



మండలంలోని బీరోని మడవ, రెడ్యాతండా, జగత్‌రావుపేట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కే.రాజు సోమవార క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఆదివారం వీచిన భారీ గాలులతో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం జరిగి పంట నేలవాలిందని పంట దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 180ఎకరాల మేర మొక్కజొన్న పంట నష్టం జరిగినట్లు గుర్తించారు. నష్ట వివరాలను సేకరించి కమిషనర్ కార్యాలయానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని, వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఫయాజ్, జగత్‌రావుపేట సర్పంచ్ మోహన్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

చిన్నగూడూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని చిన్నగూడూరు సర్పంచ్ బత్తెం రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని ఉపసర్పంచ్ గాడిపల్లి జీవన్‌తో కలిసి పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతం పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్వాడి సెంటర్‌లో రికార్డులను పరిశీలించి గర్భిణీ స్త్రీలకు పాలు, గ్రుడ్లు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జినక శేఖర్, కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వడ్లకొండ ఆధామ్, చిత్తారి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్డు సభ్యులకు శిక్షణ

**గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

రెండు మాసాల క్రితం జరిగిన పంచాయతి ఎన్నికల్లో గెలుపొంది భాధ్యతలు చేపట్టిన నూతన వార్డు సభ్యులకు పంచాయత్‌రాజ్ చట్టంపై అవగాహన కలిగించేందుకు ప్రభుత్వం చేపట్టిన శిక్షణాశిబిరాల నిర్వహణలో భాగంగా గూడూరు మండలంలో కూడా సోమవారం నుండి శిక్షణాశిబిరం ప్రారంభించారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు శిక్షణ ఇస్తున్నారు. మండలంలోని 41 గ్రామపంచాయతిల నుండి 356 మంది వార్డు సభ్యులు ఉండగా మూడు దశల్లో ఒక్కో దశలో ఐదు రోజుల పాటు వారికి శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకొరకు గ్రామాల పేర్లను ఆల్ఫాబెటికల్ ఆర్డర్‌లో తీసుకొని దశలవారీగా ఎంపిక చేసిన గ్రామాల వార్డు సభ్యులకు ఈ శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ క్రమంలో తొలుత మండలంలో ఎంపిక చేసిన గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు సోమవారం నుండి ప్రారంభమైన శిక్షణా శిబిరానికి హాజరయ్యారు. మొదిటి దశ శిక్షణ సోమవారం నుండి ఈనెల 27 వరకు, రెండవ దశ మార్చి 4 నుండి 8 వరకు, మూడవ దశ 9 నుండి 13 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నారు. ఇందుకొరకు ప్రత్యేక శిక్షణ పొందిన పంచాయతి కార్యదర్శులను వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చేందుకు నియమించారు. పంచాయత్‌రాజ్ చట్టం-2018పై అవగాహన, వార్డు సభ్యుల విధులు, భాధ్యతలు, చట్టపరమైన ఆంక్షలు, శిక్షలు తదితరాల గురించి శిక్షణా శిబిరాల్లో అవగాహన కలిగిస్తున్నారు.




## గూడూరులో మళ్లీ మొదలైన మర్కట యాగం

**గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

పట్టణంలో మళ్లీ కోతుల సంఖ్య ఎక్కువ కావడంతో పట్టణవాసులను వాటి బెడద నుండి తప్పించేందుకు మరోమారు చర్యలకు ఉపక్రమించారు. గత సంవత్సరం స్థానికుడైన డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ తన సేవా కార్యక్రమాల్లో భాగంగా తన స్వంత డబ్బు వెచ్చించి స్వచ్ఛందగా కోతులను పట్టించి వాటి బెడదను తగ్గించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పంచాయతి ఎన్నికల్లో ఆయన సతీమణి సునిత గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్‌గా పోటీ చేసిన సందర్భంగా తమను గెలిపిస్తే పట్టణంలో కోతుల బెడదను శాశ్వతంగా నిర్మూలిస్తామని తమ ఎన్నికల వాగ్దానాల్లో ఈ అంశాన్ని చేర్చిన విశయం కూడా తెలిసిందే. కాగా ఎన్నికల్లో సునిత సర్పంచ్‌గా విజయం సాధించి భాధ్యతలు చేపట్టిన తర్వాత ఇటీవల మళ్లీ పట్టణంలో కోతుల సంఖ్య పెరిగింది. దీంతో తామిచ్చిన వాగ్దానానికి తోడు పట్టణవాసులు మరోమారు చేసిన విజ్ఞప్తుల నేపథ్యంలో సర్పంచ్



సునితాకొమ్మాలునాయక్ ఆధ్వర్యంలో సోమవారం నుండి కోతులు పట్టించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఎప్పటిలాగే పట్టించిన కోతులను సురక్షితంగా సుదూర అటవీ ప్రాంతంలో వదిలిపెట్టడం జరుగుతుందని తెలిపారు. కోతుల బెడద నివారణకు పట్టణవాసులు కూడా గ్రమపంచాయతి పాలకవర్గానికి సహకరించాలని, ఇతర ప్రాంతాల నుండి పట్టణ పరిసరాల్లోకి, పంట పొలాల్లోకి కోతులను ఎవరైనా వదిలివెళ్లే ప్రయత్నాలు చేస్తున్నారా అన్నది గమనిస్తూ ఉండాలని కోరారు.

## డిఎ బకాయిలను విడుదల చేయాలి

### టిఎస్‌సిపిఎస్ఇయు ఆధ్వర్యంలో నిరసన



**గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ డిఎలను వెంటనే చెల్లించాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్సన్ ఎంప్లాయిస్ యూనియన్ (టిఎస్‌సిపిఎస్ఇయు) రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ రవిచంద్ర, మండల అధ్యక్షుడు జి మల్లేషంలు డిమాండ్ చేసారు. యూనియన్ రాష్ట్రశాఖ పిలుపులో భాగంగా సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సిపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డిఎలను వాయిదాల రూపంలో చెల్లించడం అన్యాయమని, వాటిని కూడా సకాలంలో చెల్లించకుండా జాప్యం చేస్తుండడంతో ఈ బకాయిల మొత్తం ఇప్పటికే రూ.1200 కోట్లకు చేరిందని అన్నారు. మొత్తం 60 డిఎ వాయిదాల బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. దీంతో సిపిఎస్ ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతి నెల ప్రభుత్వం విడుదల చేస్తున్న రూ.700ల కోట్ల నిధులలో ఈనెలలో తప్పనిసరిగా డిఎ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో పాత పెన్షన్ విధానాన్నే పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్, యూనియన్ ప్రతినిధులు మనోహర్, చంద్రమౌళి, షాహిదలీ, లక్షపతి, ఆదినారాయణ, లక్ష్మయ్య, శ్రీను, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కన్నతండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

**కొత్తగూడ ఫిబ్రవరి 23 ప్రభాత వార్త :**

ఏ తండ్రి అయినా తన కూతురు కన్యాదానం ద్వారా మరో ఇంటికి మహాలక్ష్మి  మ్రలా వెళ్లాలని కోరుకుంటాడు. పసుపు పారాణి కాళ్లతో, పెళ్లి పీటల మీద తన బిడ్డను చూసి మురిసిపోవాలని ఆశపడతాడు. కానీ, విధి ఆడిన వింత నాటకంలో ఆ కూతురు పెళ్లి పీటలు ఎక్కాల్సింది పోయి, కన్నతండ్రి చితికి నిప్పు అంటించాల్సి వచ్చింది. ఆ సన్నివేశం చూసిన ఊరు ఊరంతా శోకసముద్రంలో మునిగిపోయిన సంఘటన మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ఈ విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ రావు ఆదివారం ములుగు జిల్లా మేడారం వెళ్తుండగా బైక్ అదుపు తప్పి కింద పడటంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.సాధారణంగా హిందూ సంప్రదాయం ప్రకారం కుమారులు అంత్యక్రియలు నిర్వహిస్తారు. కానీ, కమలాకర్ రావుకు కుమారులు



లేకపోవడంతో, ఆయన గారాల కూతురు రస్మిత ధైర్యం చేసింది. కన్నీళ్లు మున్నీరవుతున్నా.. గుండె నిభరంతో తన కన్నతండ్రికి తలకొరివి పెట్టింది. అది తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కమలాకర్ పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ విషాద కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సారయ్య, చల్ల నారాయణరెడ్డి, రూప్ సింగ్, జనార్దన్ రెడ్డి, మెకానిక్ కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల అభిమాన ప్రజలు కమలాకర్ అంతక్రియలో పాల్గొన్నారు.

## యాస వెంకటనారాయణ ఆశయాలను కొనసాగిద్దాం



**: కొత్తగూడ ఫిబ్రవరి 23 ప్రభాత వార్త :**

యాస.వెంకటనారాయన ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది తన మరణ ఉద్యమానికి కుటుంబానికితీరని లోటుగా భావిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పార్టీ డివిజన్ నాయకులు శ్రీశైలం అధ్యక్షతన సంతాప సభను నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ వెంకటనారాయన న్న అత్యంత క్రమశిక్షణ కలిగిన నాయకుడు నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాన తూది వరకు పోరాడిన సీనియర్ నేత అని అన్నారు.   కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐఎఫ్టియు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటార్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్య రామ్ సింగ్, తోలెం నిర్మల, ఈసం సారన్న, లూనావత్ రాజేందర్, భూక్య పూర్ణ చందర్, మంగన్న, రాయుడు, మద్దెల వెంకటేశ్వర్లు, కాసర్ల నాగేష్, బానోత్ మోహన్, రామ్ ధన్  తదితరులు పాల్గొన్నారు.

## 50 ఆకుల తునికి ఆకు కట్టకు 6 రూపాయలు చెల్లించాలి

**.కొత్తగూడ ఫిబ్రవరి 23 ప్రభాత వార్త :**

50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలని సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఏ ఐ కె ఎం ఎస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం వల్లపూ సాంబ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏ ఐ కె ఎం ఎస్మ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ద బోయిన జీవన్ మాట్లాడుతూ తుని కి ఆకు కోతలు నిండు వేసవిలో వస్తాయని, అసలే అరకొరగా ఉన్న ఆదివాసీ లు, ఇతర పేదలు వేసవి ఎండల మూలంగా తుని కి ఆకు కోతాసమయంలో ఎండ దెబ్బలు తాకి దాహంతో తల క్రిందులయ్యే ప్రమాదం ఎదుర్కొంటున్నారని, అందువల్ల ప్రూనింగ్ రేట్లు, ఆకుల కట్ట రేట్లు పెంచాలని, కల్లేదార్ల జీతాలు, ఇతర అన్ని రకాల పనులకు కూడా తమ కూలి రేట్లు పెంచుకునేందుకు ముందుకు రావాలని పిలపునిచ్చారు. అవసరమైతే సమ్మె తదితర పోరాట రూపాల్లో కూలీ లు తమ శ్రమకు తగ్గ కూలి రేట్ల సాధనకై పోరాడాలన్నారు. తుని కి ఆకు యాభై ఆకుల కట్ట రేటు రూ.6 లు పెంచుకోవడమే గాక ఈ సీజన్లో తుని కి ఆకు పనులకు సంబంధించి న అన్ని రకాల పనులకు రేట్లు పెంచుకోవడానికి ఆదివాసులు, ఇతర పేద ప్రజలు దృఢంగా పోరాడాలన్నారు. కళ్లేదార్ల, గిర్దవర్ల జీతాలు, పాము కాట్లకు, ఇతర అడవి జంతువులకు, ప్రమాదాలకు, నష్టాలకు తుని కి ఆకు కాంట్రాక్టర్లు తగిన నష్ట పరిహారం చెల్లించేలా పోరాటాలు చేసి సాధించుకోవాల న్నారు.గత 50 సంవత్సరాలకు పైగా్నా రన్నారు.గోదావరి లోయ ప్రాంతంలో సుమారు 10 లక్షల ఎకరాల పోడు భూములు సదించుకున్నరన్నారు. తాగు నీరు, రోడ్లు, కరేంటు సరఫరా వంటి ఏర్పాట్లు చేసుకున్నారన్నారు.1/70 యాక్టును, పేసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం లాంటి ఎన్నోహక్కులు సదించుకున్నారన్నారు. తమ వ్యవసాయం అభివృద్ధి చేశారన్నారు.ఫారెస్ట్ అధికారుల దోపిడిని ఎదిరించా రన్నారు.1959 లో 100 ఆకుల కు 05 పైసల రేటు ఉంటే నేడు 50 ఆకుల కట్టకు 3 రూపాయలు సాధించుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఐ ఫ్ టీ యూ జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాయ మల్లు, పార్టీ నాయకులు చల్లా మహేందర్, కాసర్ల లక్ష్మయ్య, ఐత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా బాలికలకు పరీక్షసామగ్రి వితరణ

**గూడూరు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త**

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బా బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కానున్న బాలికలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పరీక్షా ప్యాడ్స్, పెన్నులు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక పరీక్షలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలని, ఒక ప్రణాళిక ప్రకారం పరీక్షలకు సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. గురుకుల బాలికల విద్యా అవసరాలను తీర్చేందుకు తన సహాయసహకారాలు ఎల్లవేళలా అందిస్తానన్నారు. ఈ సందర్భంగా ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ పర్సంటేజ్ సాధించిన విద్యార్థిని వైష్ణవిని అభినందించిన సతీష్‌గౌడ్ ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ రవికుమార్‌తో పాటు గురుకులం ఎస్ఓ, అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది, భూపతి శ్రీనివాస్, లోకేష్, మణి పాల్గొన్నారు.

## అనారోగ్యం తో మహిళ మృతి

**గంగారం ఫిబ్రవరి 23,ప్రభాతవార్త**



గంగారం మండల కేంద్రంలో పెద్దగుంపుకు చెందిన జేజ్జరీ లక్షి  మ్ర (35)గత కొద్దీ కాలం నుండి అనారోగ్యం తో బాధపడుతూ, ఎంజిఎం లో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 44 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారుసోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 44 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధించిన అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరబండరాజు కాలనీ ని సందర్శించిన

# ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కాలనీ వాసుల కు అండగా ఎస్సీ,ఎస్టీ కమీషన్**

**కాలనీ వాసులను వెళ్ళకొట్టె ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు**

వరంగల్ సిటి ఫిబ్రవరి23 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ చెరబండరాజు నగర్ కాలనీ ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమీషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ. చెరబండరాజు కాలనీ లో గత కొద్దిరోజులుగా కాలని వాసులకు మంచినీరు సరఫరా నిలిపివేయడంతో వారు పడిన ఇబ్బందులను తెలుసుకున్నారు.కాలనీ వాసులను భద్రకాళీ ప్రాంతం నుండి వెళ్ళకొట్టాలని చూసిన విషయాల పై కమిటీ చైర్మన్,సభ్యులు చర్చించారు.బ్రతుకు తెరువు లేకుండా చేసి వాళ్ళను ఖాళీ చేయించడానికి ప్రయత్నం చేసిన ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కి ఫోన్ చేసి, తక్షణమే తమ కమీషన్ ఓ ఎఫ్ సి కి రావాలని ఆదేశించారు.అదేవిధముగా దేవాలయ అధికారులను,దళితులను ఇబ్బందులు పెడుతే చట్టం ముందు శిక్షా అర్హులౌవుతారని హెచ్చరించారు.విద్యుత్ అధికారులను సైతం కరెంట్ సరఫరా కాలనీ కి నిత్యం అందించాలని తెలిపారు. స్థానిక పోలీస్ అధికారులు కూడా ప్రజలను ఎలాంటి ఇబ్బందులు పెట్టకూడదని ఆదేశించారు.దళితులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న కమీషన్ అండగా ఉంటుందని,భరోసా ఇచ్చారు.అనంతరం ఇటీవల భద్రకాళీ దేవస్థానం ఎదురుగా ఉన్న దళితుల బందు పథకం ద్వారా పెట్టిన హోటల్ నుమున్సిపల్ అధికారులు అన్యాయంగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తొలగించిన విషయాలపై కమీషన్ బృందం ఆరాతీశారు.భాధ్యులైన వారిపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ వాసులు సొంత గూటి కోసం పడిన కష్టాలను వివరించారు.దళితులమనే ఇక్కడ నుండి వెళ్ళకొట్టేందుకు కొంత మంది కుట్ర పన్ని కావాలనే చేశారన్నారు.రోజు కూలీ చేసుకొని పైసా పైసా కూడపెట్టి ఇండ్లు నిర్మించు కున్నామని అన్నారు.ఇక్కడ నుండి వెళ్ళి పోలేమని మీరే న్యాయం చేయాలని కాలనీ వాసులు కమీషన్ సభ్యులను వేడుకున్నారు.

# ఎస్ఎస్ సీ పరీక్షలకు సర్వం సిద్ధం

**పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని**

**డిఇఓ రాజేందర్ ఆదేశాలు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఐడిఓసి కార్యాలయంలో డీఈఓ రాజేందర్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సి సెంటర్ల కస్టోడియన్లు, రూట్ అది కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 3,544 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. 20 కేంద్రాల్లో పరీక్షలు పకడ్బందీ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. మార్చి 14వ తేది నుండి ప్రారంభం కానున్న పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 3,544 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారన్నారు. అందులో బాలురు 1,701 మంది, బాలికలు 1,843 మంది ఉన్నారని తెలిపారు..పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో మొత్తం 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను నియమించగా, మొత్తం 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు విధులు నిర్వర్తించనున్నారని అన్నారు. అలాగే 20 మంది డిపార్ట్ మెంటల్ అధికారులతో పాటు అదనంగా ప్రశ్నపత్రాల భద్రత కోసం 3 'సి' సెంటర్ కస్టోడియన్లు నియమించినట్లు వివరించారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని డీఈఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు, మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలని డీఈఓ రాజేందర్ పిలుపునిచ్చారు. అంతకు ముందు పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణ మోహన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి రమేష్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా భూమి రికార్డుల సవరణ, వారసత్వ మ్యూటేషన్లకు సంబందించిన ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 131 ధరఖాస్తులు రాగా వాటి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసీఈవో పురుషోత్తం, జిల్లా అధికారులు శ్రీనివాసరావు, మరియన్న, శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, హరిప్రసాద్, రవి రాథోడ్, సరిత, సబిత, కృష్ణవేణి, రజిత, యాదగిరి, పవన్ కుమార్, మదన్ మోహన్, సురేష్, ఆయా మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**-రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి23,(ప్రభాతవార్త):



అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఇందిరమ్మ ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కార్పోరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం పలు అభివృద్ధి పథకాల అమలు, పరిశీలనకై మానుకోటకు వచ్చిన చైర్మన్ ముందుగా జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు నిధులు కేటాయించి యువతీ,యువకుల విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ప్రవేశపెట్టి ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటిలోని 17వ వార్డును సందర్శించి ఇల్లందు రోడ్డు ఎస్సీ కాలనీకి ప్రభుత్వ పరంగా అందించిన గృహాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇండ్లు, అంతర్గత రోడ్లు మంజూరి చేసి కాలనీ అభివృద్ధి చేస్తామని తెలిపారు. మానుకోటకు వచ్చిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను ముందుగా ఆర్డివో కృష్ణవేణి, కార్పోరేషన్ అధికారులు శ్రీనివాసరావు, దేశిరాం నాయక్‌లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## కేయూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈనెల 25, 26తేదీలలో నిర్వహించాల్సిన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా పడినట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన పరీక్షల్లో నాన్‌ప్రొఫెషనల్ కోర్సులు (ఎం.ఏ., ఎం.ఎస్‌సి., ఎం.కామ్.)తో పాటు ప్రొఫెషనల్ కోర్సులు (ఎంబీఏ, ఎంసీఏ) కూడా ఉన్నాయి. ఈ పరీక్షలను తిరిగి ఎప్పుడు నిర్వహించనున్నారనే విషయాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు. పరీక్షల కొత్త తేదీలకు సంబంధించిన పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## జడ్పిహెచ్ఎస్ గురిజాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని గురిజాల జడ్పిహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన కళావేదిక, కంప్యూటర్ ల్యాబ్‌ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ అమెరికా ఇండియా సమన్వయకర్త ముక్క శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 40 మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లతో కలిసి ప్రారంభించిన బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు కోసం సంస్థను స్థాపించి ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో కళావేదికలను కంప్యూటర్ ల్యాబ్స్‌ను విద్యార్థులు కూర్చోవడానికి డెస్కులను దూర ప్రాంతాల నుంచి వచ్చేసే విద్యార్థులకు సైకిళ్లను అందించామని ఇకముందు కూడా ఈ సేవా పరంపర కొనసాగుతుందని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్స్ కళావేదికను నిర్మించి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాఠశాల అభివృద్ధి కోసం సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులకు చక్కటి విద్యను బోధిస్తూనే విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రధానోపాధ్యాయులను అభినందించారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుండే పట్టుదలతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకొని చదువుకున్న పాఠశాలను మరువకుండా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ అందించిన కళావేదికను, కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొని సాంకేతిక సృజనాత్మక రంగాలలో ఉన్నతులుగా ఎదగాలని తెలియజేశారు తదనంతరం బెస్ట్ బెస్ట్ రన్నర్స్ కోఆర్డినేటర్ ముక్క శ్రీనివాస్‌ని, ముక్క రమేష్, గర్రెపల్లి వీరేశలింగంని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందము సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ రన్నర్స్ ప్రతినిధులు ముక్క రమేష్,, గర్రెపల్లి వీరేశలింగం, మాస్టర్ నిహాల్ కృష్ణ, గురజాల విద్యాభివృద్ధి కమిటీ బాధ్యులు గాదె సాంబయ్య, విద్యాభిలాషులు పత్రి కుమారస్వామి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎద సరిత, ఎంపీపీ ఎస్ గురుజాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అజ్మీరా లక్పతి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఎంఎ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, ఎం నాగరాణి, వి రవికుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్, రాహుల్, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



మడలంలోని దీక్షకుంట్ల గ్రామ సర్పంచ్ జమాండ్ల భూలక్ష్మి అత్త జమాండ్ల బక్కమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏసిపి అడ్వకేట్ బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి నవీన్, మెరుగు కుమారస్వామి, కొయ్యడ రాంబాబు, చీర కిరణ్, రావులపల్లి రాజు, స్వామి, పతంగి సాయికుమార్, తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎస్ఐని కలిసిన వివేకనంద గ్రాడ్యూయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు




దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం గ్రామ వివేకనంద గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు లొల్లాటి రమేష్, సోమవారం దుగ్గొండి ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డిని కలిసి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. కాగా మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలు, సైబర్ మోసాలు, గంజాయి, మత్తు శాంతి భద్రతలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెంచాల దేవేందర్, సహాయ కార్యదర్శి పెరుమాండ్ల మనోహర్, సభ్యులు బొడిగె బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 26వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థి మండల శ్రీదేవి శ్రీనివాస్ గెలుపొందగా వారిని సోమవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు ప్రజలు చూపించిన అభిమానం బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు సహకరించిన పార్టీ ఇంచార్జ్ గట్టిగా అజయ్‌కి, స్థానిక నాయకులకు, కార్యకర్తలకు, శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీదేవి శ్రీనివాస్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. 26 వార్డు, పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి మరింత సేవలందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయుడి రవీందర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, తక్కలపల్లి రవీందర్ రావు, పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేనుముద్దుల శ్రీధర్, రెడ్డి మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, కడారి కుమారస్వామి, పులిగిల్ల యాదగిరి, సంపంగి సాలయ్య, శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## డీఫ్లోరైడ్ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

అశోక్‌నగర్ డీఫ్లోరైడ్ ప్రాజెక్టుపై స్థానిక క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమీక్ష సమావేశానికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవలే డీఫ్లోరేడ్ ప్రాజెక్టుపై అసెంబ్లీలో ప్రస్తావించడం ప్రాజెక్టును పునరుద్దించేందుకు కావాల్సిన నిధులు సుమారు 12కోట్ల నుండి 25కోట్ల వరకు నిధులు అవసరం కాగా నిధులు మంజూరు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, త్వరలోనే నిధులను మంజూరు చేయించి ప్రాజెక్టును పునరుద్దించి నర్సంపేట తాగునీటి సమస్య తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రాజెక్టు కేటాయించిన భూమి అక్రమానికి గురికాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రాజెక్ట్ నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు దూ సముద్రం చెరువు నుండి, అదే విధంగా ఎగువన ఫారెస్ట్ లో కురిసే వర్షపు నీటిని కాలువల ద్వారా నీటిని ప్రాజెక్టు చేర్చి నీటి సామర్థం పెంచి నిత్యం నర్సంపేట ప్రజలకు నీరు అందించేందుకు త్వరలోనే చర్యలు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

నర్సంపేట డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్‌ని నర్సంపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాని మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ అధ్యక్షులు కాట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అరెల్లి వేణు, మెరుగు కిరణ్ యాదవ్, దండెం రాజు, సీహెచ్ ద్రోణ, విక్రమ్, జూలూరి శివ, సందీప్, పాషా, మోహన్, శ్రీను నాయక్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

–ఐసీడీఎస్ సభ్యుల ఆధ్వర్యంలో...



నర్సంపేట పట్టణంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మిరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్‌లను, బాణాల ప్రసన్న, వేల్పుల శ్రీలత, పొన్నం మనీషలను మున్సిపల్ కార్యాలయంలో ఐసీడీఎస్ సీడీపీవో మధురిమ ఆధ్వర్యంలో లోకల్ సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో 15 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలుపుతూ అంగన్వాడీ కేంద్ర నిర్వహణలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లను కలిసిన వారిలో ప్రాజెక్టు సీడీపీవో మధురిమ , సూపర్వైజర్స్ రమ, పారిజాతం, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీలత, లోకల్ అంగన్వాడీ టీచర్స్ నల్లభారతి, గొర్రె రాధ, బత్తిని శిరీష, రమాదేవి, ధనలక్ష్మి, ఉమాదేవి, సరోజన, పద్మ, సునీత, వాణి, కొమురమ్మ ఉన్నారు.

## కాల్వలు పూడ్చుకపోయి తీవ్ర ఇబ్బందులు

నర్సంపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త



10 వార్డ్ వివేకానంద కాలనీలో కాల్వలు పూడ్చుకపోయి, మురికి నీరు ఒకే దగ్గర ఉండటం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పదవ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు. 4 రోజుల నుండి జేసీబీ అడుగుతుంటే, ఆయిల్ మార్పించాలని, 4 రోజుల నుండి సమాధానం చెప్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూన్న మున్సిపాలిటీ అధికారులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రిపేర్ తొందరగా చేపించకుండా నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులకు ప్రజా సమస్యల కంటే ముఖ్యమైన పని ఏం ఉంటుంది ఇప్పటికీ అయిన జేసీబీ రిపేర్ తొందరగా చేపించాలని, ప్రజలకు అవసరైన పనులను నిర్లక్ష్యంగా వ్యవహరించకూడా పనులు చేయాలని డిమాండ్ చేశారు.

# యూరియా యాప్ తో రైతులకు ఇబ్బందులు

,రాజాపేట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ప్రభుత్వం తెచ్చిన యూరియా యాప్ తో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని యాప్ లో యూరియా సామాన్య రైతులకు బుక్ కావడంలేదని నిరసిస్తూ బిఆర్ఎస్ నేతలు గాంధీ చౌరస్తాలో సోమవారం రాస్తారోకో చేశారు. రాజాపేట లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహము ముందు రోడ్డుపై బైఠాయించి టిఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ యూరియా యాప్ ద్వారా ఇబ్బంది జరుగుతున్నదని, ఈ యాప్ ను



ఎత్తివేయాలని నేరుగా షాపులలోనే ఇవ్వాలని నిరసన నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పట్టణ అధ్యక్షుడు బెడద వీరేశం, మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, మాజీ మదర్ డేరి డైరెక్టర్ చింతలపూరీ వెంకటరామిరెడ్డి, రఘునాథపురం సర్పంచ్, టిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, అంకతి సుదర్శన్, బోగ హరినాథ్ , నాగపురి పుల్లయ్య, ఏం.నాగరాజ్, లక్ష్మణ్ నాయక్,మాజీ కొండారెడ్డి చెరువు కనకయ్య, కర్ల భాను రెడ్డి, కర్ణాకర్, కటకం వెంకటేశం, వరిమడ్ల బాలకృష్ణ, తుంగ అక్షయ్, మార్కశివ సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫ్యాడ్స్, పెన్నులు అందించిన దాత

నెక్కొండ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షల దృష్ట పరీక్షలకు సంబంధించిన పరికరాలను నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రియదర్శిని, యూత్ క్లబ్ కన్వీనర్ చల్లా రగోత్తమ రెడ్డిలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్స రాలుగ నెక్కొండలో విద్యాభ్యాసం చేస్తున్నటువంటి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వారి మంచి భవిష్యత్తు కోసం,వారి బంగారు జీవితాల కోసం తమ గొప్ప మనసుతో ఆశీర్వదిస్తూ తమ సొంత ఖర్చులతో పేద విద్యార్థులకు పరీక్షలకు సంబంధించినటువంటి పరికరాలను అందించిన చల్లా



రగోత్తమ రెడ్డికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులు ఐలయ్య, రిటైర్డ్ ఉద్యోగి మహమ్మద్ మదార్ మరియు మాజీ విద్యా కమిటీ చైర్మన్ లు గరికపాటి కృష్ణారావు, కుడికాల కుమారస్వామి, స్థానిక వార్డ్ నెంబర్ ముద్రబోయిన శ్రీకాంత్, చల్లా కిషన్ రెడ్డి, తాళ్ల పెల్లి భాస్కర్, సారయ్య, పలుసం నర్స య్య, మహమ్మద్ యాకూబ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికవేత్త సంత్ రవిదాస్ పోస్టర్ ఆవిష్కరణ



ఆలేరు, 23 ఫిబ్రవరి, ప్రభాతవార్త :

గొప్ప ఆధ్యాత్మికవేత్త, కవి, సంఘసంస్కర్త రవిదాస్ జయంతి నీ పురస్కరించుకొని ఆయన పోస్టర్ను ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిలభారత కళా ప్రముఖ తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పల ప్రసాద్ మాట్లాడుతూ.కులమతాలు లేవని, పుట్టుకతో ఎవరూ గొప్పవారు కాదని, అందరూ సమానమేనని, చేసే కర్మల వల్ల మాత్రమే గౌరవం లభిస్తుందని, భగవంతుని చేరుకోవడానికి ఆడంబరాలతో కూడిన పూజలు అక్కర లేదని, నిశ్చలమైన భక్తి ఉంటే చాలు చాలు" నని సంత్ రవిదాస్ బోధనలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత కళాప్రముఖ్ బండిరాజుల శంకర్, జిల్లా కన్వీనర్ పులమేని అంబేద్కర్, ఆలేరు మోచీ సంఘం అధ్యక్షులు బెదరకోట దుర్గేశ్, సభ్యులు చంద్రగిరి రమేశ్, చంద్రగిరి లింగం, అలిసేరి వెంకటేశ్, ఉపాధ్యాయులు తరిగొప్పుల రమేశ్, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, జూకంటి సిద్ధులు, పిస్కె గణేశ్, పంతంగి శివ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరలో అమానుష ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి



. ఆలేరు, ఫిబ్రవరి 23,,ప్రభాతవార్త :

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న అమానుష ఘటన తీవ్ర కలకలం రేపింది. దేవుడి దర్శనార్థం జాతరకు వెళ్లిన గణేష్ ,చంద్రకళ రజక కుటుంబాన్ని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరు అడ్డుకొని దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెలువడ్డాయి.బాధితుల కథనం ప్రకారం, సర్పంచ్ తుకారాం రెడ్డి సహా ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి, కన్ని రెడ్డి, ఉపేందర్ రెడ్డి తదితరులు దేవాలయ ప్రవేశం విషయంలో అడ్డుకొని, ప్రశ్నించగా దుర్భాషలాడుతూ గణేష్‌పై , ఆయన బంధువులపై కిరాతకంగా దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో రెండు నెలల పసికందును కూడా కాలితో తన్నడంతో శిశువు మృతి చెందినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై హత్య కేసు (మర్డర్ కేసు) నమోదు చేసి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ రజక సంఘం డిమాండ్ చేసింది

## గ్రామపంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలి.

తుర్కపల్లి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

గ్రామపంచాయతీలు అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉప సర్పంచ్లు, వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధిపరిచే అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,జూనియర్ అసిస్టెంట్ జహంగీర్ ,సంతోష్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ ఎం సాయి కుమార్, ఎండి అల్తాఫ్, ఎల్ పవన్ కుమార్, బి గణేష్, దార మహేందర్, ఒగ్గు మధు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన కానిస్టేబుల్ పావని

యాదగిరిగుట్ట ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త ):

రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించిన క్రీడల్లో భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన వాసర్ల పావని అనేక మెడల్స్ సాధించి తన ప్రతిభను చాటుకు న్నారు. ప్రస్తుతం ఈమె యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు సిఐ భాస్కర్ ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సహచర పోలీసులు, అధికారులు అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. క్రీడల్లో ఆమె సాధించిన విజయా లు పోలీస్ శాఖకు గర్వకారణమని కొనియాడారు. కబడ్డీలో గోల్డ్ మెడల్, షాట్ పుట్ లో గోల్డ్ మెడల్, చేయి కుస్తీ పోటీలో గోల్డ్ మెడల్, వాలి బాల్ సిల్వర్,బ్యాడ్ మెంటేన్ బ్రాంజ్ మెడల్,ఉమెన్ డబుల్స్ బ్రాంజ్, మిక్స్డ డబుల్స్ఓ బ్రాంజ్ మొత్తము ఆరు మెడల్స్ ని కైవసం చేసుకుంది. కాగా జమ్మూ కాశ్మీర్ లో నిర్వహించే కబడ్డీ పోటీలకు పావని ఎంపికవ్వడం పై వర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకు సాగాలని, ఒత్తిళ్లను అధిగమించాలని స్వేరోస్ రాష్ట్ర నాయకులు మంద శ్యామ్ అన్నారు. దుగ్గొండి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని అన్నారు. స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు వరంగల్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బండెల తేజస్విని, స్వేరోస్ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీ అంబాల అఖిల్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిళ్ల ఆందోళనకు గురి కావద్దని విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ మంజుల, సీఆర్‌టిలు శ్రావణి స్పందన, సంధ్య, అనూష స్రవంతి,లావణ్య విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవనంకు శంకుస్థాపన

ఖానాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

ఖానాపురం మండలం అయోధ్యనగర్ గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనముకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధికి ప్రత్యేక కృషి త్వరగా భవనం నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, గౌడ కుల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఖానాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మండలంలోని అయోధ్యనగర్, పర్శనాయక్‌తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహాల ప్రారంభ కార్యక్రమానికి నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను పురుగుల్లాగ చూసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని పేదోడి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదవారిని దేవుడితో సమానంగా, వారి ఆత్మగౌరవాన్ని కాపాడే కోణంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. గత పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన అనాటి నాయకులకు పేదలకు ఇండ్లు కట్టించాలన్న సోయి రాలేదన్నారు. మీ అందరి దీవెనలతో ఏర్పడిన మన ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్స రమే 22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున అందించి. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. పేదవారి కలలను నిజం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే ఒరవడిని రానున్న మూడేళ్లలో కొనసాగిస్తామన్నారు. రాబోయే రోజుల్లో అర్హులైనా పేదలందరికీ విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామాల సర్పంచులు,అధికారులు,మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం

శాయంపేట, ఫిబ్రవరి 23,(ప్రభాతవార్త)



:శాయంపేట మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీల ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పరిపాలన అంశాలపై తారీకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఫణి చంద్ర తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు శాయంపేట రైతు వేదికలో.... ఆరేపల్లి, గట్లకానిపర్తి, గోవిందాపూర్, హుస్సేన్ పల్లి, జోగంపల్లి, కొత్తగట్టు సింగారం, మైలారం, నర్సింహులపల్లి, పత్తిపాక, పెద్దకోడపాక, శాయంపేట, తహరాపూర్, సూరంపేట గ్రామాలకు అదేవిధంగా ప్రగతిసింగారం గ్రామపంచాయతీలోఅప్పయ్యపల్లి, గంగిరేణిగూడెం, కాట్రపల్లి, కొప్పుల, నేరేడుపల్లి, నూర్జహాన్ పల్లి, ప్రగతి సింగారం, రాజు పల్లి, సాధన్ పల్లి, సూర్యనాయక్ తండాలో నిర్వహించబడుతుంది. శాయంపేట రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులు తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## ప్రభుత్వ నిరక్ష్యంతో శాయంపేట పీహెచ్‌సీలో దారుణ పరిస్థితులు

శాయంపేట,ఫిబ్రవరి 23,(ప్రభాత వార్త)

:శాయంపేట మండలంలో సుమారు 40 వేల మందికి వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తీవ్ర నిరక్ష ్యం నెలకొన్నదని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్ మహారాజ్ ఆరోపించారు. ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా వైద్యుడు అందుబాటులో లేకపోవడం, సిబ్బంది కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా తగిన సదుపాయాలు లేకపోవడం వల్ల రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మౌలిక వసతులు, పరిశుభ్రత లేకపోవడం దురదృష్టకరమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి(డీఎంహెచ్ఓ), భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెంటనే జోక్యం చేసుకుని 24 గంటల వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన తీర్పు ఇస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మస్కే మధు మహారాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి లక్ష్యంగా కట్టుబడి పనిచేస్తున్నాం

.ప్రభాతవార్త సుబేదారి:



ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి, విద్యా ప్రమాణాల పెంపు లక్ష ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పేర్కొన్నారు. సోమవారం హనుమకొండలోని ప్రభుత్వ మర్కజ్ ఉన్నత పాఠశాలలో బాలవికాస్ సేవాసంస్థ మరియు అమెజాన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.8 లక్షల విలువైన 20 ల్యాప్‌టాప్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. నిర్మాణంలో ఉన్న పాకశాల భవనాన్ని పరిశీలించి, పనులు మధ్యంతరంగా అసంపూర్తిగా ఉన్నాయని తక్షణమే ఎమ్మెల్యే నిధులనుంచి 5 లక్షలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణురెడ్డి , జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, బాల వికాస్ సంస్థ ప్రతినిధి షౌర్ రెడ్డి, దీనివీ, డివిజన్ అధ్యక్షులు శివాజీ, బాలవికాస్ ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టేకులగూడెంలో కోతుల బెడద తప్పించుకునేది ఎలా

కాజిపేట్ ఫిబ్రవరి23(ప్రభాత వార్త)

కాజీపేట మండలం టేకులగూడెం గ్రామాలలో కోతుల బెడద రోజు రోజుకు పెరుగుతోంది. కోతులు గుంపులు గుంపులుగా బయలుదేరి టేకులగూడెం,(కాలని)పైవిరుచుకుపడుతున్నాయి. ఇళ్ల దుకాణాలలో తినుబండరాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతో పాటు పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. ప్రజలపై దాడులకు దిగుతూ గాయ పరుస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. కోతుల నియంత్రణ కోసం అధికారులు చర్యలు చేపట్టాలని టేకులగూడెం గ్రామసులు డిమాండ్ చేస్తున్నారు. ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ. అడవిలో ఆహారం లభించక గ్రామాల్లోకి అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్లమీద పడుతున్నాయి. అటవీ ప్రాంతాలు రోజురోజుకు తగ్గి పోవడం వాటికి చొచ్చుకు వస్తున్నాయి. గుంపుల గుంపులుగా కాలనీల్లో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లలో తయారు చేసుకున్న భోజనలతోపాటు పప్పు దినుసులు, పట్టుకెలుతున్నాయి. తీవ్రవైన కోతుల బెడద కారణంగా కిరణా షాపులు, గ్రామంలో తీవ్రఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు. షాపులోని



వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు .పాద చారుల వెంటపడి దాడి చేసి తీవ్ర గాయాల పాలు చేస్తున్నాయి. గాయాల పాలైన వారు ఆస్పత్రులకు వెళ్లి వ్యాక్సి న్స్ వేయించుకుంటున్నారు. చిన్నపిల్లలు దారి వెంట స్కూలుకు వెళ్లాలన్న పెద్దలు కూడా బయటకు వెళ్లాలన్నా కోతుల గుంపులు చూసి ఒక్కింత వనికి పోతున్నారు. కోతులకు తోడుగా కుక్కలు కూడా ఇదే పందాలు ఎంచుకున్నాయి. దారి వెంట వెళ్లే వారిని మరి వెంబడించి కరుస్తున్నాయి ద్విచక్ర వాహనాలకు అడ్డు తిరిగి వారు కిందపడే వరకు వదిలిపెట్టడం లేదు. గ్రామాల్లో కోతుల కుక్కల బెడదను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు ఈ దిశగా ఆలోచన చేయాలని టేకులగూడెం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## స్పోర్ట్స్ హబ్ గా హనుమకొండ.

ఛాంపియన్లుగా ఖమ్మం భద్రాద్రి జిల్లాలు..

.ప్రభాతవార్త సుబేదారి:

జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన హన్మకొండ జిల్లాను స్పోర్ట్స్ హబ్ గా మార్చనున్నట్లు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల ముగింపు కార్యక్రమం సోమవారం హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష ్యంతో ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని క్రీడాకారులు హనుమకొండ విచ్చేసి తమ ప్రతిభను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఫలితాలను క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలన్నారు. విజేతలకు అభినందిస్తూ, పతకాలు సాధించని క్రీడాకారులు తమ ప్రతిభను విశ్లేషించుకుని భవిష్యత్తులో విజయానికి సరైన మార్గాలను ఎంచుకోవాలన్నారు. క్రీడాకారులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా క్రీడా శాఖను అభినందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి



వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ నైపుణ్యాలు ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. ప్రణాళిక బద్ధమైన శిక్షణకు అంకిత భావం క్రమశిక్షణ తోడైతే విజయాలు సొంతం అవుతాయన్నారు. నాలుగు రోజులపాటు జరిగిన ఈ రాష్ట్ర స్థాయి పోటీలో ఓవరాల్ చాంపియన్ గా పురుషుల్లో ఖమ్మం జిల్లా, మహిళల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు నిలిచాయి. వీరికి అతిథులు జ్ఞాపికలు, విజేతలకు మెడల్స్ ప్రధానం చేసి సర్టిఫికెట్లు అందజేశారు.

## మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు

డ్ప్రభాతవార్త సుబేదారి



:బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ కాంగ్రెస్ కార్యకర్తపై జరిగిన దాడి ఘటనపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అధికారం కోల్పోయినా కొంతమంది ప్రతిపక్ష నేతలు ఇంకా గుండాల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఉద్యమ కాలంలో అధికారులపై దాడులకు పాల్పడిన నాయకత్వం ఇప్పటికీ అదే స్వభావంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. బి ఆర్ ఎస్ కార్పొరేటర్ మా కాంగ్రెస్ కార్యకర్తపై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. గతంలో తోట పవన్‌పై జరిగిన దాడిని కూడా గుర్తుచేస్తూ, ఇది ఒంటరి ఘటన కాదని, క్రమపద్ధతిలో జరుగుతున్న దాడుల శ్రేణిలో భాగమని అన్నారు. నిన్నటి ముఖ్యమంత్రి పర్యటనపై అవాకులు చెవాకులు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. మా ప్రభుత్వం ప్రజల పక్షాన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్రశాంత నగరాన్ని అస్థిరపరిచేలా వ్యవహరిస్తే పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో జరిగిన అనేక హింసాత్మక ఘటనలకు కూడా అదే నాయకత్వం ప్రోత్సాహం ఇచ్చిందని ఆరోపించారు. పదేళ్ల అధికార కాలంలో కాలనీ, డివిజన్ స్థాయి సమస్యలపై దృష్టి సారించని వారు ఇప్పుడు ప్రజా ప్రయోజనాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అక్రమ సంపాదనలతో రాజకీయాలు చేయడం ఆపాలని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పటికీ మా సహనం బలహీనత కాదని, అభివృద్ధి మా సిద్ధాంతమని, కక్షపూరిత రాజకీయాలు మా స్వభావం కాదని స్పష్టం చేశారు. కార్యకర్తల రక్షణ విషయంలో రాజీ పడేది లేదని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచల చిట్ ఫండ్ సభ్యులకు నగదు చెక్కుల పంపిణీ

ప్రభాతవార్తా సుబేదారి

:వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అచల చిట్ ఫండ్ యాజమాన్యం నుండి సభ్యులకు నగదు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన 79 మంది లబ్ధిదారులకు రూ.3,67,27,224/ చెక్కులను గౌరవ అతిథి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అర్హులైన లబ్ధిదారులు తమ గుర్తింపు కార్డులు మరియు సంబంధిత పత్రాలతో న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ ముందు హాజరయ్యారు. చిట్ఫండ్ యాజమాన్యం మరియు బాధితుల పట్ల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.సాయికుమార్ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వ న్యాయవాది తీగల జీవన్ గౌడ్ పారదర్శకంగా వ్యవహరించారు. చిట్ ఫండ్ లో సభ్యులుగా చేరి డబ్బులు చెల్లించిన వారికి న్యాయసేవాధికార సంస్థ ద్వారా తిరిగి చెల్లించడం జరిగినది, వారి ఆర్థిక ఇబ్బందులను తగ్గించుట కొరకు న్యాయ సేవాధికార సంస్థలు కృషి చేస్తాయని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. చిట్ఫండ్ సంస్థ నుండి డబ్బులు రావాల్సిన లబ్ధిదారులకు రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటిసారిగావారు చెల్లించిన డబ్బును తిరిగి చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. చిట్ ఫండ్ సంస్థలు వారి ఇష్టమైన రీతిన ప్రభుత్వ నియమ నిబంధనలను, చట్ట పరిధిలో కార్యకలాపాలు చేయాలని, వారి వల్ల ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తగిన పరిహారం అందించుట మరియు వారికి న్యాయ పరిరక్షణ కల్పించుట ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు తమకు న్యాయం జరిగిందని, న్యాయ సేవాధికార సంస్థ ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని మరోసారి నిరూపించుకుందని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, బాధితుల తరఫున న్యాయవాది వై. విశ్వేశ్వర రావు, అచల చిట్ఫండ్ తరపున సీనియర్ న్యాయవాది చొల్లేటి రామకృష్ణ, వరంగల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసరావు, అచల చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం చనిపోదు.. మిత్రుని జ్ఞాపకార్థం కుటుంబానికి ఆర్థిక సహాయం

..కేసముద్రం, ఫిబ్రవరి 23: ప్రభాతవార్త.

..సాధారణంగా మిత్రుడు మృతి చెందితే అతని కుటుంబానికి క్లాస్మేట్లు ఆర్థిక సహాయం అందించడం చూస్తుంటాం. అయితే ఇక్కడ స్నేహానికి మరో కొత్త అర్థం దొరికింది. కొన్ని సంవత్సరాల క్రితమే మృతి చెందిన తమ స్నేహితుడు ప్రశాంత్ జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయన తండ్రి సందిరి ఈశ్వర్ ఇటీవల మృతి చెందిన సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు క్లాస్మేట్లు. కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్‌కు చెందిన 2009-2010 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఈ మానవీయ కార్యక్రమానికి ముందుకు వచ్చారు. మొత్తం 18 మంది స్నేహితులు స్పందించి రూ.5 వేల విలువైన నిత్యావసర సరుకులను సోమవారం ఈశ్వర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. "మా స్నేహితుడు లేకపోయినా, అతని జ్ఞాపకం ఎప్పటికీ మాతోనే ఉంటుంది. అతని కుటుంబానికి అండగా నిలవడం మా బాధ్యతగా భావించాం" అని వారు తెలిపారు. స్నేహితుడి మరణానంతరం కూడా అతని కుటుంబాన్ని మరవకుండా సహాయం అందించడం పట్ల గ్రామస్తులు, పలువురు మేధావులు ఆ బ్యాచ్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి భాస్కర్, బొలగాని గణేష్, బోడ రమేష్, అంబాల శరత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. స్నేహం కాలంతో ముగిసేది కాదని, మానవత్వమే నిజమైన బంధమని ఈ సంఘటన మరోసారి చాటిచెప్పింది.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

కేసముద్రం ఫిబ్రవరి 23 ప్రభాతవార్త.



....బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్ లకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు మూతికి నల్ల రిబ్బన దరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాన్సు వాడ లో ఓ హిందూ మహిళపై, మతోన్మాదులు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటనకు నిరసనగా బంద్ కి పిలుపునిచ్చిన బిజెపి హిందూ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పిరికి దుశ్చర్యను, సంతుష్టీకరణ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నాను.. వారిని వెంటనే విడుదల చేసి, అసలైన నేరస్థుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదు. అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవుతెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అలుపెరగని పోరాటం ఇది. ధర్మం గెలిచే వరకు ఈ పోరు ఆగదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపాలిటీ కన్వీనర్ నాగేశ్వరా చారి ,వెలిశాల నవీన్ ,సింగంశెట్టి మధుకర్ ,లంకలపల్లి శ్రీనివాస్, అనిల్ బచ్చు లక్ష్మీ నారాయణ, బానోత్ సంపత్, చక్రధర్ ,రమేష్, వీరభద్ర చారి పాల్గొన్నారు.

# ముస్త్యాలపల్లి లో ఉచిత వైద్య శిబిరం.

నడికుడ, ఫిబ్రవరి 23(ప్రభత వార్త):

మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో అజర హాస్పిటల్ సౌజన్యంతో గ్రామ ప్రజలకు సోమవారం రోజున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఆరోగ్య



శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన అజర హాస్పిటల్ యాజమాన్యం మరియు డాక్టర్ల ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి దొంతుల కరుణా దేవి, వార్డు సభ్యులు, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రేవూరి సాకారంతో వంతెన పూర్తి

నడికుడ, ఫిబ్రవరి 23(ప్రభత వార్త)

:గ్రామ ప్రజల దశాబ్దాల వారధి కల త్వరలో నెరవేరనున్నది. కంటాత్మకూరు వాగుపై ..10 కోట్లతో పూర్తయిన వంతెన ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సాకారంతో పరకాల కంటాత్మకూర్ అంబాల గూనిపర్తి గ్రామాల నడుమ ఒక సంవత్సరంలోనే నిర్మించిన ఈ బ్రిడ్జితో త్వరలోనే అందుబాటులోకి రానున్నది. ఇక రవాణా సౌకర్యం మెరుగుపడి దూర భారం తగ్గనుండగా, నడికూడ మండల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతున్నది.

# రెండు నెలల చిన్నారి మృతి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఫిబ్రవరి 23 (ప్రభాతవార్త)



కుమ్మెర మల్లన్న జాత సందర్భంగా అగ్రకుల అహంకారంతో జరిగిన దుర్ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్దూరి అనిల్ మాదిగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవుని దర్శనానికి వెళ్లిన కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని ఆయన ఖండించారు. ధార్మిక స్థలాల్లో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉన్నాయని ఎవరికైనా కులం ,వర్గం పేరుతో అడ్డంకులు సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్పడిన అగ్రకుల రెడ్డి వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు,(ప్రభాతవార్త)



ఎలాంటి అనుమతులు లే కుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టు కున్నట్లు ఐనవోలు ఎస్సై ప స్తం శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట ఆకేరు వాగు నుండి అక్రమంగా గా ఇసుక రవాణా చేస్తున్నా రని నమ్మదగిన సమాచారం మేర కు సిబ్బందితో కలిసి చిం తకుంట గ్రామంలో రెండు ఇ సుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీ స్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. కట్రాల గ్రామానికి చెందిన చె వ్వ సాంబకుమార్, చిక్కొండ లింగం అను డ్రైవర్లతోపాటు సదరు ట్రాక్టర్ యజమానులు మహమ్మద్ కరీం, నాంపల్లి కు మార్ రాజా లపై కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్స్ శ్రీనివాస్ తదితరులున్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే.కె.ఆర్.నాగరాజు



కాజీపేట్ ఫిబ్రవరి23(ప్రభాత వార్త)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధి లోని కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దామెర్పుల స్వరూప, సాంబయ్య ల కుమారుడు అనిల్ కుమార్, శ్రావణి ల వివాహపు విందు కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్. నాగరాజు, ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ అధికార ప్రతినిధి, నిమ్మని. శేఖర్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, క్ర. హరీష్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాతంగి. రవి, సీనియర్ నాయకుడు నర్మేట. రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తోట్ల.రాజు యాదవ్



కాజీపేట్ ఫిబ్రవరి23(ప్రభాత వార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం లోని కాజీపేట మండల్ 45 డివిజన్లోని కుమ్మరిగూడెంకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామరప్పల, సాంబయ్య కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తోట్ల. రాజు యాదవ్ బత్తినిబాబు, నక్కల. యాదగిరి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ బుకింగ్ వాలెంటర్లకు ప్రత్యేక శిక్షన

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 23(ప్రభాత వార్త)



డిజిటల్ క్రాప్ బుకింగ్ లో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి రైతు వేదికలో పంట నమోదు చేసే వాలెంటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి ఏవో పద్మ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ సీజన్లో వేసిన పంటను అన్ని గ్రామాల రైతులు వాలెంటర్ల ద్వారా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, నూతనంగా నియమించిన వాలెంటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 23(ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపెల్లి గ్రామంలో సోమవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రసాయన ఎరువులు, పురుగుల మందుల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. రసాయన ఎరువుల వల్ల భూసారం దెబ్బతినడమే కాకుండా, పండించిన ఆహారం విషతుల్యమవుతోందని అధికారులు రైతులకు వివరించారు. ఆవు పేడ, మూత్రం ద్వారా తయారు చేసే జీవామృతం, ఘన జీవామృతం వాడటం వల్ల భూమిలో వానపాముల సంఖ్య పెరిగి, నేల సారవంతం అవుతుందని ప్రత్యక్షంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుందని, తద్వారా రైతులకు నికర ఆదాయం పెరుగుతుందని నిపుణులు సూచించారు. ప్రకృతి పద్ధతిలో పండించిన పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వినియోగదారులు కూడా సేంద్రియ ఉత్పత్తుల పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ, ప్రతి రైతు తమకున్న పొలంలో కనీసం కొంత భాగంలోనైనా ప్రయోగాత్మకంగా ప్రకృతి వ్యవసాయం ప్రారంభించాలని కోరారు. ప్రభుత్వ పరంగా లభించే ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రకృతి వ్యవసాయ క్షేత్ర సహాయకులు, గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించండి

రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ వెలిశోజు రామ మనోహర్ డిమాండ్.

ఫిబ్రవరి 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:23 ఫిబ్రవరి 2026 సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ తెలంగాణ (ఎస్.జి.పి.ఏ.టి) హనుమకొండ మరియు వరంగల్ జిల్లా శాఖల ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు హనుమకొండ లోని ఏకశిలా పార్కు వద్ద" ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరాహార దీక్ష కార్యక్రమం రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ వెలిశోజు రామ మనోహర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జి. వీరస్వామి గార్లు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్మెంట్ బకాయిలు రాక చనిపోయిన పెన్షనర్లకు ముందుగా సంతాపం ప్రకటించారు. అనంతరం నిరాహార దీక్ష కార్యక్రమానికి రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రెటరీ వెలిశోజు రామ మనోహర్ అధ్యక్షత వహించగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇ.నరసింహారెడ్డి గారు మరియు వరంగల్ జిల్లా అధ్యక్షులు తుమ్మ వీరయ్య గారు సహా అధ్యక్షత వహించారు. అనంతరం రాష్ట్ర బాధ్యులు వెలిశోజు రామ మనోహర్, జి వీరస్వామి , కే. సుధీర్ బాబు మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఇప్పటివరకు రిటైర్డ్ అయిన ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని గత ఆరు నెలల నుండి కూడా నిరంతర పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన రాక పోవడం తో ఈరోజు" రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టడం జరిగినది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల సహకారంతో ఇందిరా పార్కులో రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు.....దీక్ష కు సంఘీభావంగా వచ్చిన రాష్ట్ర బిజెపి నాయకులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రావుల పద్మ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి , సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి నిరాహార దీక్ష శిబిరానికి సంఘీభావం ప్రకటించి, తదనంతరం వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ బకాయిలు ఆపడం సరికాదు వెంటనే చెల్లించాలని శాసనసభలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడారని వారు మార్చి ఒకటి వరకు రిటైర్మెంట్ బకాయిలు చెల్లించినట్లయితే మార్చి రెండవ తేదీ నుండి 5వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నిరాహార దీక్షలు చేపడతానని వారన్నారు.




సిపిఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిరాహార దీక్షకు సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తున్నామని మీరు చేసే ఉద్యమం న్యాయ యుతమైనదని మీ బకాయిలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని మా పార్టీ రాష్ట్ర శాఖ కూడా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తుందని తెలియజేశారు. మీ ఉద్యమానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమములో బాధిత నాయకుడు హనుమకొండ ఎస్.టి.ఓ. ప్రధాన కార్యదర్శి కందుకూరి దేవదాసు, వివిధ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల బాధ్యులు టీఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ , ఎన్జీవో నాయకులు పుల్లూరు వేణుగోపాల్, డిటిఎఫ్ కే.శ్రీనివాస్, టి.పి.టి.ఎఫ్ శ్రీరామ్, సత్యనారాయణ, యూటీఎఫ్ నాయకులు టి.కుమార్ గార్లు మాట్లాడుతూ మార్చి 2024 నుండి జనవరి 2026 వరకు రిటైర్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలను 23 నెలలు గడిచినా చెల్లించకపోవడం దారుణమని, పెన్షనర్లను మానసికంగా వేధించడమేనని, తీవ్ర అనారోగ్యానికి గురి చేయడం ప్రభుత్వానికి సరియైనది కాదని వక్తలు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో నానా ఇబ్బందులకు గురిఅవుతూ, తమ ఆరోగ్యాన్ని బాగు చేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 72 మంది పెన్షనర్లు రిటైర్మెంట్ బకాయిలు రాకపోవడంతో బాధతో, కృంగిపోయి, ఆరోగ్యం క్షీ ణించి చనిపోవడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 21000 మంది రిటైర్డ్ అయ్యారు. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి రాష్ట్రంలోని ఇంకా దాదాపుగా 18 వేల మంది రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలను కాపాడాలని, వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు అన్నింటిని చెల్లించాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఏ.లను వెంటనే ప్రకటించాలని, పిఆర్సి రిపోర్టు సబ్మిట్ చేసి పిఆర్సి 2023 ని వెంటనే ఆమోదించాలని నగదు రహిత హెల్త్ కార్డుల్లో పెన్షనర్లకు ఒక శాతం మాత్రమే కాంట్రిబ్యూషన్ తీసుకొని ఈ.పి.హెచ్.ఎస్. కమిటీలో 6గురు పెన్షనర్లను సభ్యులను తీసుకోవాలని వక్తలందరూ డిమాండ్ చేశారు. హాజరైన వారిలో యం. సింగారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జ్యోతి రమణి, రాధ,ఎల్. ప్రభాకర్ రెడ్డి,ఎస్. ధర్మేంద్ర, భోగేశ్వర్, గఫార్, మహబూబ్ అలీ, పి. సంజీవరెడ్డి, బి.రాధ, యన్. సుభాషిణి, ఎన్ రాజకొమురమ్మ, పి, ఆంజనేయులు,ఇ. ఇంద్రసేనారెడ్డి, రవీందర్, యం సంజీవరెడ్డి, కృష్ణారావు,రఘువీర్, బి.కృష్ణమూర్తి రవీందర్ సంజీవ్ కుమార్ పి.రాజి రెడ్డి, సారయ్య, రాజేందర్, కే.శ్యామ్ రావు, డాక్టర్ బి. కృష్ణమూర్తి, సి.హెచ్.సంజీవ రావు, తదితరులు 250 మంది పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

..జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను అధికారులు పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఇతర అధికారులతో కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 165 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని పి ఐ ఓ లు ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టానికి సంబంధించిన దరఖాస్తులు కూడా పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పబ్లిక్ డోమైన్ లో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు దుర్మార్గపు చర్య

ప్రజా పాలన అంటే ఇదేనా

సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి దావూద్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఫిబ్రవరి 23:** ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు ప్రభుత్వ దుర్మార్గపు చర్యాని, ప్రజా పాలన అంటే ఇదేనా అని సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి దావూద్ అన్నారు . సోమవారం హైదరాబాదులోని ఆరోగ్యశాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బయలుదేరుతున్న మండలంలోని ఆశా వర్కర్లను ఇంటి వద్ద నుండి ముందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తలలించడం ఏంటని ప్రభుత్వంపై మండిపడ్డారు . ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఎన్నికల ముందు వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని. హెల్త్ కార్డులు. ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని శాంతి యుతంగా. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలియజేసేందుకు వెళ్తున్న ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్యమా, రాచరిక వ్యవస్థన అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎంతటి నిర్బంధానైనా తట్టుకొని పోరాటాలు ఉధృతం చేస్తారని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఇప్పటికైనా సమస్యల పైన చర్చలు జరిపి ఆశలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని దావూద్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకు అండగా ఉంటాం.

**మంగపేట ఫిబ్రవరి23, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని చేరుపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ ఇటీవలే మృతి చెందడంతో చిత్రపటానికి పూల మాల వేసి దశదిన కర్మలకు హాజరైనా యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ కుంజా సూ ర్య కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ చిన్నాన్న సత్యనారాయణ ఇటీవల కాలం నుండి బాధ పడుతూ స్వర్గస్థులు అవ్వగా ఈరోజు అయన దశ దిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి అయన మృతి పట్ల అయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు నియోజకవర్గ యువ నాయకులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య ఈ కార్యక్రమం లో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తో పాటుగా జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్షల ప్యాడ్స్ పంపిణీ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



ములుగు జిల్లాలోని మైనార్టీ విద్యార్థులకు గురుకుల బాలికల ఇంటర్ విద్యార్థినులకు పరీక్షల నిమిత్తమై,ప్యాడ్స్ పంపిణీ చేసినట్లు జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మామిడిశెట్టి కోటి తెలిపారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ ..రాబోయే పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యి మీరు చదువుకున్న విద్యాలయానికి,గురువులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో రామప్ప ట్రస్ట్ బోర్డు చైర్మన్ మిల్కూరి ఐలయ్య,గ్రామకమిటీ అధ్యక్షులు చెన్నోజు శ్రీనివాస్,మాజీ లీశిగిది జంగిలి రవి,కాంగ్రెస్ నాయకులు మిల్కూరి యుగంధర్,రెడ్డి శ్రీధర్,గుర్రపు ప్రవీణ్,బైకని అచ్యుత్,మహమ్మద్ అహ్మద్,సలీం , తదితర నాయకులు పాల్గొన్నారు

## శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ ఆలయ అభివృద్ధికి సహకరించండి

. ఆలయ ఇఓ మహేష్.

**మంగపేట ఫిబ్రవరి23, ప్రభాతవార్త.** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ ఆలయ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్కని సోమవారం ఉదయం హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో కలసిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం. ఆలయ కార్యనిర్వహణాధికారి, ఆలయ అర్చకులు కలసి మంత్రికి వేద ఆశీర్వచనం చేసి ఆలయానికి సంబంధించిన అభివృద్ధి పనుల గురించి మాట్లాడడం జరిగినది ఇట్టి విషయంపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగినది. 2027 లో జరుగు గోదావరి పుష్కరాల సందర్భంగా మల్లూరు గ్రామంలో పుష్కర ఘాట్ నిర్మాణం గురించి సీతక్క కి తెలియజేయడం జరిగినది ఇట్టి విషయం పై మంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలిపారు.

## పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం

### నార్కట్ పల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** నార్కట్పల్లి అభివృద్ధికి కట్టుబడి ఉంటామని సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు. సోమవారం నార్కట్ పల్లి పట్టణంలో పలు సామాజిక, అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పట్టణానికి చెందిన ఆమనగంటి నరేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గృహ యజమానికి శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పట్టణంలోని వివో షోరూమ్, అంగన్వాడీ నూతన భవన ముగ్గు పోసే కార్యక్రమాలలో కూడా ఆయన పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సేవలను మరింత మెరుగుపర్చేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల బలోపేతం ద్వారా చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. పట్టణ అభివృద్ధి దిశగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల మద్దతు కొనసాగుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## క్రమశిక్షణతో కూడిన చదువుతోనే లక్ష్యసాధన

### స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 23** నార్కట్ పల్లి పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రధానాధ్యాపకులు సాగి శైలేంద్ర కుమార్ శర్మ అధ్యక్షతన కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధానాధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన చాలా ముఖ్యమని తెలిపారు. సరైన లక్ష్యాలను నిర్ణయించుకుని వాటి సాధన కోసం కృషి చేస్తే విజయాన్ని అందుకోవడం కష్టం కాదని ఉపదేశించారు. రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు పూర్తి స్థాయిలో సిద్ధమై, ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే తమ తల్లిదండ్రులకు, కళాశాలకు సమాజంలో గౌరవప్రదమైన పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య బృందం కరస్పాండెంట్ ముద్దం నరసింహ గౌడ్, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజుగౌడ్, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, గణేశ్, రాజు, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ చారి మరియు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్నేహబంధాలు, జ్ఞాపకాలు, ఆశయాలతో నిండిన ఈ వీడ్కోలు వేడుక అందరికీ స్మరణీయంగా నిలిచింది.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మంత్రి వివేక్



**మంగపేట ఫిబ్రవరి23, ప్రభాత వార్త.** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న మంత్రి వివేక్ తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకులు. ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు మంగపేట మండల కేంద్రంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ దళిత నాయకుల ఆధ్వర్యంలో మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం ప్రజాస్వామ్యమా? లేక ధనస్వామ్యమా? అనే అనుమానం కలగక మానదు. చెన్నూరు మున్సిపాలిటీలో ప్రజలు తీర్పు ఇచ్చి కార్పొరేటర్లను గెలిపిస్తే, ఆ తీర్పును గౌరవించాల్సింది పోయి.. పోలీసుల అండతో, అధికార మదంతో ప్రతిపక్ష నాయకులను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని హెచ్చరించారు. అధికారం.. అహంకారం.. అక్రమ నిర్బంధంతో ఉద్యమ నాయకుడు బాల్క సుమన్‌పై జరుగుతున్న దాడులు, ఆయనను అక్రమంగా జైల్లో పెట్టడం కేవలం భయాందోళనలను సృష్టించే పిరికిపంద చర్య. మంత్రి వివేక్ తనకున్న వేల కోట్ల ఆస్తుల అహంకారంతో, పోలీసులను పావులుగా వాడుకుంటూ సామాన్యులపై, ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని డిమాండ్ చేస్తున్నాం రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కి, ఆర్థిక బలంతో రాజకీయం చేయాలని చూడటం సిగ్గుచేటు.పదవుల కోసం పాకులాట.. విలువలు లేని రాజకీయం పూటకో పార్టీ మారి, పదవుల కోసం ఎవరి కాళ్ళకైనా మొక్కే సంస్కృతి మంత్రి వివేక్ ది అని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు చెన్నూరు అభివృద్ధికి మీరు చేసిందేమిటో బహిరంగ చర్చకు రాగలరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్వయంగా మంత్రిగా ఉండి కూడా, తన నియోజకవర్గంలో చైర్మన్ పీఠాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా గెలుచుకోలేక, ప్రతిపక్ష కార్పొరేటర్లను డబ్బు సంచులతో కొనడానికి ప్రయత్నించడం మీ అశక్తతకు నిదర్శనం.

బాల్క సుమన్ అరెస్ట్ వెనుక అసలు కుట్ర!

బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన కార్పొరేటర్లను బెదిరించడానికి, వారిని లొంగదీసుకోవడానికి బాల్క సుమన్‌ను అడ్డంకిగా భావించి అక్రమంగా జైలుకు పంపారు.బాల్క సుమన్‌ను జైల్లో వేసి చిరు ఆనందం పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి వివేక్‌కు ఒకటే హెచ్చరిక చేస్తున్నాం, ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ తీర్పుదారులు. మీరు వేస్తున్న ఈ వేషాలను, చేస్తున్న కుట్రలను ప్రజలు క్షమించరు. ప్రజా సంక్షేమాన్ని వదిలేసి, కేవలం రాజకీయ కక్ష సాధింపులే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం దగ్గరపడింది. అర్థబలంతో అధికారాన్ని కొనాలని చూస్తే, అదే ప్రజలు రేపు మిమ్మల్ని కాలగర్భంలో కలిపేయడం ఖాయం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ దళిత నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య నిమ్మగడ్డ ప్రవీణ్ ,కర్రీ శ్రీను, బియ్యానిశ్రీను, బోడ ప్రసాద్, పట్టెం సందీప్, తెల్ల నగేష్ ,నిట్ట బన్ని, తది తరులు పాల్గొన్నారు

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు తనిఖీ

### జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్గొండ. ప్రభాతవార్త .ఫిబ్రవరి. 23** నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణ పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం అయన నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి జైలు సమీపంలో నిర్మాణంలో ఉన్న మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను తనిఖీ చేశారు. మొదటిసారిగా ఈ భవనాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవనం నిర్మిస్తున్న స్థలం ,అంచనా వ్యయం ,తదితర వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భవనాన్ని పూర్తి చేసేందుకు మరికొంత బడ్జెట్ అవసరం ఉందని డి ఎం హెచ్ ఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటివరకు నిర్వహిస్తున్న పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని పరికరాలను ఇక్కడ వినియోగించడం జరుగుతుందని, అయితే భవన నిర్మాణానికి మరికొంత బడ్జెట్ అవసరం ఉన్న విషయాన్ని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సైతం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు .అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 15 రోజుల్లో మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవనం మొత్తాన్ని పరిశీలించారు. డాక్టర్ గదులు, పేషంట్స్ వేచి ఉండే గది, ల్యాబ్, స్టోర్, వివిధ గదులు ,వార్డులు, ర్యాంప్, టాయిలెట్ సౌకర్యం, అలాగే నీటి వసతి. పరిసరాలు అన్నింటిని పరిశీలించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ నేత నరసింహారావు ,మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన పనులను ప్రాధాన్యత క్రమంలో, నిర్దేశిత గడువులోపు పూర్తి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త .ఫిబ్రవరి. 23** సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అంగన్వాడి కేంద్రాలు, మూత్ర శాలలు, అంగన్వాడి భవ నాలు,గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, కాంపౌండ్ గోడలు, మూత్రశాలల నిర్మాణం వంటి పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చిన్నారులు మరియు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందేలా నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. అదేవిధంగా పీఎం శ్రీ పాఠశాలలు, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని , యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్ డి ఎఫ్, ఎంపీ లాడ్స్ నిధులతో చేపడుతున్న పనులు ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. రెవిన్యూ అదనపుకలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటీ ఈడబ్ల్యుఐడీసీ తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు, తదితరులు హాజరయ్యారు.